వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 14, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు



## కాంగ్రెస్‌పార్టీ అంటేనే దగా.. మోసం..!




16లో.. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నల్గొండ, ఖమ్మం, వరంగల్ స్థానంలో అభ్యర్థులను ప్రకటించని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు

రెడ్లకు బీసీలకు మధ్య పోటీగా మారిన ఎమ్మెల్సీ ఎన్నికలు

నిన్నటితో నామినేషన్ల ఉపసంహరణ ముగింపు

బరిలో 19 మంది అభ్యర్థులు



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి అధికార ప్రతిపక్ష పార్టీలు వెనకడుగు..

వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :

రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా ప్రధానంగా అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర పోటీ ఉంటుంది.. ముఖ్యంగా అధికార పార్టీ తమ అభ్యర్థిని ముందుగా ప్రకటించి ప్రతిపక్ష పార్టీలకు సవాల్ విసురుతారు.. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా గత అసెంబ్లీ ఎన్నికల వరకు అధికార బి ఆర్ ఎస్ పార్టీ ముందుగా తమ అభ్యర్థులను ప్రకటించి ప్రతిపక్ష పార్టీలకు సవాల్ విసిరేవారు. గత ఎన్నికల్లో కూడా అందరికంటే ముందుగా వంద రోజుల ముందు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒకేసారి 100 మంది అభ్యర్థులను ప్రకటించి ప్రతిపక్ష పార్టీలకు వణుకు పుట్టించారు.. ఎంపీటీసీ ఎన్నికనుండి ఎమ్మెల్యే ఎన్నికల వరకు బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలుగా అనేక విజయాలు సాధిస్తూ అప్రహతితంగా తమ విజయపరంపరను కొనసాగించింది..



2లో..


## భక్తులతో కిటకిటలాడిన మేడారం



### అమ్మవార్ల ఆశీర్వాదం కోసం ఎదిరుచూపులు

తాడ్వాయి,ప్రభాతవార్త, 13 ఫిబ్రవరి : లక్షలాది మంది భక్తుల కోర్కెలు తీర్చె అమ్మవార్లకు నేడు శుక్రవారం మొక్కు బడులు సమర్పించనున్నారు. తెలంగాణా జిల్లాల నుండే కాకుండా పొరుగున గలచత్తీష్ గడ్, ఓరిస్సా, మహరాష్టం ,జార్ఖండు, పొరుగు దేశాల నుంచికూడ ప్రముఖులు మేడారాన్ని సందర్సించారు, బుధ,గురు వారం గద్దెలకు అమ్మ.ఆర్లు చేరుకుని కొలువుదీరినారు. ఈరోజు రాత్రి యె భక్తులంతా మేడారం చేరుకున్నారు..

2లో..



సామాన్యుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వడ్డీ వ్యాపారస్థులు

నూటికి రూ.15నుండి 20వరకు అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వైనం

అంతా మా ఇష్టం మాకేదురు ఎవరులేరు

అధిక వడ్డీతో మూడుపువ్వులు, ఆరు కాయలుగా వ్యాపారం

వడ్డీ వ్యాపారస్థుల ఆగడాలను అరికట్టేది ఎవరు..?

# ప్రజలను పీడిస్తున్న వడ్డీ వ్యాపారస్థులు

మహబూబాబాద్,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో పేద ప్రజలను వడ్డీ వ్యాపారస్థులు పట్టిపీడిస్తున్నారు. బీదల అవసరాలను ఆసరగా చేసుకొని నూటికి రూ.15 నుండి 20వరకు అధనంగా వడ్డీలు వసూలు చేస్తూ వారి జీవితాలతో వడ్డీ వ్యాపారస్థులు చెలగాటం ఆడుతున్నారు. జిల్లాలో ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్థులు గిరిజనుల నిరక్ష్యరాస్యతను ఆసరా చేసుకొని ఇష్టానురీతిలో వడ్డీలు వసూలు చేస్తూ వారి జెబులు గుల్ల చేస్తున్నారు. వడ్డీ వ్యాపారులు ఎలాంటి పత్రాలు లేకుండా అక్రమంగా వడ్డీ వ్యాపారం చేస్తూ అంతా మా ఇష్టం మాకు ఎదురు ఎవరు లేరన్న రీతిలో వారి ఆగడాలు ఉన్నాయి.

2లో..

# ఏసీబీ వలలో పంచాయతీరాజ్ ఏఈ



2లో..

కలెక్టర్ ఆదేశించిన పనులకు సైతం పర్సంటేజ్ డిమాండ్ చేసిన ఘనుడు

వెంకటాపూర్ లో సైతం ప్రతి పనికి పర్సంటేజ్ వసూలు

పి ఆర్ ఏ ఈ కాదు పర్సంటేజీలు ఏ ఈ

ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : సంగం మండల పంచాయతీరాజ్ ఏఈ గా పనిచేస్తున్న రమేష్ ప్రతి పనికి పర్సంటేజీల వసూల్లో దేశముదురుగా చెప్పవచ్చని పలువురు పేర్కొంటున్నారు. సదరు ఏఈ ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పంచాయతీరాజ్ ఏఈ గా పనిచేసిన సమయంలో సైతం ప్రతి పనికి ఒక రేటు కట్టి పర్సంటేజీలు వసూలు చేసేవాడు.

# భక్తులతో కిటకిటలాడిన మేడారం



మొదటిపేజీ తరువాయి

**జంపన్నవాగులో పుణ్యస్నానాలు..**

ఉదయమే లేచి జంపన్నవాగును చేరుకుని వాగులోని నల్లాలకింద పుణ్యస్నానాలను ఆచరించడం చేయనున్నారు. మహిళలు పిల్లలు, మగవాళ్ల నూతనవస్త్రాలను దరించి సమ్మక్క సారలమ్మ గద్దెలకు చేరుకోనున్నారు. నిలువెత్తు బంగారాన్ని మొక్కుబడులుగా మొక్కులను సమర్పించేందుకు భక్తులు సిద్దమై ఉన్నారు. విడిదిగృహాలు నిండిపోయాయి. ఆరుబయట చెట్లకింద ఉన్నారు. గురువారం రాత్రి12 గంటల అనంతరం శుక్రవారం అయినందున స్నానాలు చేసిహైమాస్ లైట్లవెలుతురులో మొక్కులు అప్పగించారు. భక్తులకు అధికారులు అన్నిఏర్పాట్లు చేశారు ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు ఏ రోడ్డులోభక్తులు ఉన్నా తాగూనీటిసౌకర్యం చేశారు. మంత్రి సీతక్క గురువారం మేడారాన్ని సందర్శించారు. మొక్కుబడులను సమర్పించుకున్నారు. వివిధప్రాంతాలనుంచి వచ్చినవాళ్ల కూడమొక్కుబడులు సమర్పించారు. పారిశుద్యపనులు కూడ బాగాచేపట్టారు. ఈసారి అన్నిశాఖల అధికారులు ఏర్పాట్లను చేశారు. శభాష్ అనిపించు కోవడం చాలాసంతోషంగా ఉందిమేడారం పరిసరాలలో రోడ్లమరమ్మత్తు పనులు బాగాచేశారని అంటున్నారు .



**ఊరట్టం నుంచి మాజీ ఎమ్మెల్యే ఇంటినుంచి ఆవుదూడ**

మేడారం మినిజార పండుగను పురస్కరించుకుని ఊరట్టం నుంచి ఆవుదూడను మొక్కుబడులు సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతీసారీ జాతర జరిగినప్పుడు తమఇంటినుంచి సమ్మక్క దేవతకు సెలపెయను సమర్పించుతారు. అమ్మవారికి చీరె,సారె సమర్పించు కుంటారు. ఇంటిల్లిపాదిపూజలు చేశారు. నేడు మొక్కుబడులు మూడోగట్టం నిర్వహించుటకు సన్నద్ధం అవుతున్నారు.

## ప్రజలను పీడిస్తున్న వడ్డీ వ్యాపారస్థులు

మొదటిపేజీ తరువాయి

పేద ప్రజలు అవసరాన్ని వ్యాపారస్థులు వ్యాపారంగా మలుచుకొని కోట్లకు పడగలేత్తుతున్నారు. వడ్డీ వ్యాపారస్థులు ఇటీవల కాలంలో వడ్డీకి తీసుకున్న వ్యక్తితో అసభ్యకరంగా మాట్లాడడమే కాకుండా భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని సదరు బాధితులు వాపోతున్నారు. వడ్డీ వ్యాపారస్థులు ఎలాంటి లైసెన్స్ లేకుండా అధిక వడ్డీలు వసూలు చేస్తూ వడ్డీ వ్యాపారాలు చేయడం ఎంటని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అధిక వడ్డీ వ్యాపారుల్లో ప్రభుత్వ ఉద్యోగులు ఉండడం గమనార్హం. చిన్న చిన్న ప్రైవేట్ ఉద్యోగులు చేసుకుంటూ తమ అవసరాల నిమిత్తం డబ్బులు వడ్డీకి తీసుకోవడంతో వారికి వచ్చే నెల జీతంలో సగానికిపైగా జీతం వడ్డీలకే సరిపోతుందని వారు వాపోతున్నారు. వీధి వ్యాపారులు తమ వ్యాపారానికి సరిపడా డబ్బులు లేకపోవడంతో ఉదయం రూ.పదివేలు తీసుకుంటే సాయంత్రానికి అదనంగా రూ.100కలిపి 10100చెల్లించాల్సి ఉంటుంది. దీంతో వడ్డీ వ్యాపారుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. రోజు మొత్తం కష్టపడగా వచ్చిన లాభం మొత్తం వడ్డీ వ్యాపారస్థులకే కట్టాల్సి వస్తుందని చిరువ్యాపారస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది వడ్డీ వ్యాపారస్థులు వడ్డీకి ఇచ్చే సమయంలో సదరు వ్యక్తి నుండి తాకట్టు కింద ద్విచక్ర వాహనాలు, కార్లు, బంగారం, ఇంటి పేపర్లు, తెల్లపేపర్‌పై సంతకాలు, బ్లాంక్ చెక్కులు వంటి తనకా కింద తమ వద్ద పెట్టుకుంటారు. ఇలాంటి వ్యక్తులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి అధికార ప్రతిపక్ష పార్టీలు వెనుకడుగు..

మొదటిపేజీ తరువాయి

**అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో కారుకు బ్రేక్....**

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆత్మవిశ్వాసం గానో అతి విశ్వాసం గానో ఎలాగైనా అధికారంలోకి వస్తాం అనే ధీమాతో ఒంటరిగా 119 స్థానంలో పోటీ చేసి కేవలం 39 స్థానాల్లో విజయం సాధించి అధికారానికి అందనంత దూరంలో ఆగిపోయారు... ఆ తర్వాత జరిగిన ఎంపి ఎన్నికల్లో పోటీ చేసి కనీసం ఒక్కటంటే ఒక్క స్థానం కూడా గెలవకపోవడంతో బి ఆర్ ఎస్ కేడర్ తీవ్ర నిరుత్సాహానికి గురైంది.. దానికి తోడు గెలిచిన పదిమంది ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి పోవడంతో బిఆర్ఎస్ పార్టీ సంక్షోభంలో పడింది.. ఒక దశలో మరికొంతమంది ఎమ్మెల్యేలను చేర్చుకుని ఏకంగా బిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసుకుంటారనే ప్రచారం కూడా జరగడంతో బిఆర్ఎస్ పార్టీ ఒక కుదుపుకు గురైంది... కానీ అనేక ఒత్తిళ్లను ఎదుర్కొనడంతో పాటు అధికార పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ప్రస్తుతం తెలంగాణలో ప్రజలు టిఆర్ఎస్ పార్టీని మళ్లీ కోరుకుంటున్నారని రాబోయే 10 స్థానాల ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుస్తారని ఇటీవల కేసీఆర్ అనడం కొసమెరుపు...

**నల్గొండ వరంగల్ ఖమ్మం స్థానంలో అభ్యర్థులను ప్రకటించని కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీలు...**

గత ఎంపీ ఎన్నికల తర్వాత ఎంతో ప్రతిష్టాకరమైన టీచర్ ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేయుటకు ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ తో పాటు అధికార కాంగ్రెస్ పార్టీ కూడా వెనకడుగు వేయడం గమనార్హం.. ఎన్నికలంటేనే అధికార ప్రతిపక్ష పార్టీల్లో వణుకు పుడుతుంది.. అధికారంలోకి వచ్చి కేవలం సంవత్సర కాలం పూర్తయిన సందర్భంలో ఈ ఎన్నికల్లో ఒకవేళ ఓడిపోతే అధికార పార్టీ తీవ్ర నిరాశలో కూరుకు పోతుందని అధికార పార్టీ అనుకుంటుంటే గత ఎంపి ఎన్నికల్లో ఒక్క స్థానం కూడా రాకపోవడం మళ్లీ ఈ ఎన్నికల్లో గెలవకపోతే పార్టీ మళ్లీ పార్టీ సంక్షోభంలో పడుతుందనే భయంతో బిఆర్ఎస్ పార్టీ అనుకుంటున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. అందుకేనేమో రాష్ట్రంలోని రెండు ప్రధాన పార్టీలు తమ అభ్యర్థిని ప్రకటించలేదు..

**రెడ్లకు, బీసీలకు మధ్య పోటీగా మారిన వైనం**

గత ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్సీగా గెలిచిన తీన్మార్ మల్లన్న తమ దిష్టానని ధిక్కరించి బీసీ జపం చేస్తున్నారు. తీన్మార్ మల్లన్న ఇండిపెండెంట్ అభ్యర్థి అనధికారిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు బీసీ అభ్యర్థి సుందర్ రాజ్ కు, మరో ఇండిపెండెంట్ అభ్యర్థి పూల రవీందర్ కు తమ మద్దతు ప్రకటించి ఆర్ట్స్ కాలేజీలో భారీ బహిరంగ సభ నిర్వహించి రెడ్ల ఓట్లు తమకు అవసరం లేదని కేవలం బీసీ ఓట్ల తోనే మేము గెలుస్తామని ప్రకటించి ఎన్నికలు కేవలం అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య కాకుండా రెడ్లు బీసీల మధ్య జరిగే పోరాటంగా మార్చారు.. ఇప్పటివరకు అధికారికంగా కేవలం బిజెపి పార్టీ మాత్రమే తమ అభ్యర్థిగా పులిసర్వోత్తమ్ రెడ్డిని ప్రకటించింది.

**గత ఎన్నికల ఫలితాలు**

గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో యుటిఎఫ్ బలపరిచిన అలుగుబల్లి నర్సిరెడ్డి తమ సమీప అధికార పార్టీ అభ్యర్థి పూల రవీందర్ పై ఘనవిజయం సాధించారు. నర్సిరెడ్డికి 9000 ల ఓట్లు రాగా రెండవ స్థానంలో పూల రవీందర్ కు 6,800 మూడో స్థానంలో ఉన్న అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డికి 1700 ఓట్లు సాధించారు..

**గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులే మళ్లీ...**

నల్గొండ, వరంగల్ ,ఖమ్మం ఎమ్మెల్సీ స్థానంలో గత ఎన్నికల్లో గెలిచి మళ్లీ టీఎస్ యుటిఎఫ్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, గత ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయిన పూల రవీందర్, పులి సర్వోత్తమ్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, లతో పాటు బీసీ అభ్యర్థులుగా మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, పూనా రవీందర్ ల మధ్య ప్రధాన కోటి ఉంటుందని పరిశీలకుల అంచనా..

**నిన్నటితో నామినేషన్ల ఉపసంహరణ పూర్తి 19 మంది బరిలో.**

ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ ,వరంగల్ ,ఖమ్మం స్థానాల్లో మొత్తం 23 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు మరొక అభ్యర్థి నామినేషన్ అధికారులు తిరస్కరించారు.. దీంతో 19 మంది తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు.

## ఏసీబీ వలలో పంచాయతీరాజ్ ఏఈ

మొదటిపేజీ తరువాయి

అభివృద్ధి పనులను గుర్తించిన ఆయా గ్రామాలలో పని వాల్యుయేషన్ కంటే నాలుగు వంతులు ఎక్కువగా వేసి పనులు చేయించేవాడు. ఈ పనులకు ఎంబీ రికార్డు చేసి పర్సంటేజ్ తో పాటు అదనపు పర్సంటేలు సైతం తీసుకుంటుండేవాడు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఓ సర్పంచ్ నీ ఇలాగే నానా ఇబ్బందుల గురి చేస్తే ఆ సర్పంచి సదరు ఏఈ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్త జిల్లాలు ఏర్పాటైన క్రమంలో ములుగు డివిజన్ భూపాలపల్లి జిల్లాలోకి చేరింది. ఈ క్రమంలో అప్పటి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆకునూరు మురళి విధులు నిర్వర్తించాడు. ఆ సమయంలో ఆయన విద్య వ్యవస్థపై ప్రధాన ఫోకస్ పెట్టి వెంకటాపూర్ మండలంలోని కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి ఆ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాడు. అందులో భాగంగానే జవహర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అదనపు గదుల నిర్మాణం మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాడు. ఈ క్రమంలో అదనపు గదుల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కోసము ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించాడు. ఈ నేపథ్యంలో సదరు ఏఈ రమేష్ ప్రతిపాదనలు సిద్ధం చేయడానికి పాఠశాల కమిటీ చైర్మన్ ను డబ్బులు డిమాండ్ చేయగా విసిగి వేసారిన చైర్మన్ పాత్రికేయులకు సమాచారం అందించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాడు. దీనితో జిల్లా కలెక్టర్ ఏ ఈ రమేష్ పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. శాఖ పరమైన చర్యలు తీసుకునేందుకు సన్నద్ధమైన క్రమంలో కాళ్ళ వెళ్ళబడి బ్రతిమలాడుకొని, మరోసారి చేయనంటూ, అప్పటి పి ఆర్ డిఈ చొరవతో కలెక్టర్ ను వేడుకున్నాడు. ఇదొక్కటే కాక మండలంలో గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టిన పనులకు గాను ఊహించని రీతిలో సర్పంచులు, కాంట్రాక్టర్ల ముక్కు పిండి పర్సంటేజీలు వసూలు చేసిన తర్వాతే ఎంబి రికార్డు చేసేవాడు. ఆ తరువాత వెంకటాపూర్ మండలం నుంచి బదిలీపై సంగం వెళ్లిన ఏఈ తన తీరు మార్చుకోకపోగా ఏకంగా ఒక ఇంటి నిర్మాణం అనుమతి కోసం రూపాయలు 80,000 డిమాండ్ తీసుకుంటుండగా ఏసీబీ వలలో చిక్కుకున్నాడు. వెంకటాపూర్ మండలంలో పంచాయతీరాజ్ ఏఈగా పనిచేసిన రమేష్ ను పి ఆర్ ఏ గా కాకుండా పర్సెంటేజీల ఏఈ గా కాంట్రాక్టర్లు ఫన్నీగా పిలుచుకునేవారు. ఏది ఏమైనా ఇలాంటి అవినీతి అధికారికి తగిన శాస్తి జరిగిందని వెంకటాపూర్ మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయన బాధితులు సైతం చర్చించుకుంటున్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**దుగ్గొండి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

మండలంలోని రేకంపల్లి గ్రామానికి చెందిన కానుగుల రాంబాబు తండ్రి కానుగుల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం మృతుడి కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా వివిధ ప్రమాదాల్లో కాలు విరిగిన ఈసంపెల్లి శ్రీను, జన్ను అరుణ, పొన్నం వెంకన్న, అరుణ్‌లను పరామర్శించి ఎలా జరిగిందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిలి, నాయకులు మండ శ్రీనివాస్, మురళి, రవి, నర్సింహస్వామి, వంశీ, మనోజ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పోలింగ్ కేంద్రాలను 50కి పెంచాలి

**బీఆర్ఎస్ మండల కమిటీ డిమాండ్**

**నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

మండలంలో పోలింగ్ కేంద్రాలను 50కి పెంచాలని బీఆర్ఎస్ మండల కమటి డిమాండ్ చేశారు. నర్సంపేట రూరల్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ 22వేల జనాభాకు కేవలం 43 మాత్రమే పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారని దాని వలనల అందరు ఓటు వినియోగించుకోవడం కోసం ఈ సమయం సరిపోవడం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రజల సౌకర్యం కోసం పోలింగ్ కేంద్రాలను నర్సంపేట మండలంలో 50కి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, కొమ్మల గోపాల్‌రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి, మోటూరి రవి, కందుల రాజిరెడ్డి, లకిడె రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

*సంగెం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



సంగెం గీసుగొండ మండలాల్లో గురువారం రోజున అట్టహాసంగా జరిగిన పలు వివాహ వేడుకల్లో పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొని ఆయా కుటుంబాల నూతన నవ దంపతులను ఆశీర్వదించారు. సంగెం మండల పరిధిలోని శతావత్‌తండాకు చెందిన సపావట్ సక్కుబాయి–బాలునాయక్ దంపతుల కుమార్తె మమత–గణేష్‌ల వివాహ వేడుకల్లో ధర్మారెడ్డి పాల్గొని నూతన నవ దంపతులను సత్కరించి ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్న సందర్భంగా ఆయన వెంట ఉన్న కార్యకర్తలు నారాజు పడుతుండటంతో వారిని గమణించిన ధర్మారెడ్డి ఈ సందర్భంగా వారితో కొద్ది సేపు ముచ్చటిస్తూ తెలంగాణ రాష్ట్రంలో నేడు ప్రజలకు సంతరించుకున్న కలికష్టాన్ని నివారించడానికి రాభోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర తెరమీదకు రాబోతున్నామని ఎవ్వరు అధైర్య పడవద్దని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలను బుజం తట్టి వారికి ధైర్యం కల్పించారు. ఏఒక్క కార్యకర్త కాని నాయకుడు కాని గడుప తాటి అడుగు బయటపెట్టి బోల్తా పడవద్దని మీకు మంచి రోజులు ముందున్నాయని వారికి ధర్మారెడ్డి సూచించారు. ఆయన వెంట వరంగల్ జిల్లా నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, సంగెం మండల మాజీ జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి, సంగెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూటి సారంగపాణి, మండల మాజీ ఎంపిపిలు చొల్లేటి వీరాచారి, బుక్క మల్లయ్య, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## జయముఖిలో జిల్లా స్థాయి క్రీడాపోటీలు

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



స్థానిక ముగ్ధుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జిల్లా స్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ మేరకు మై భారత్ వరంగల్ నెహ్రూ యువకేంద్రం వారి ఆధ్వర్యంలో చేపట్టిన క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలికల విభాగం కబడ్డీ పోటీల్లో కళాశాల విద్యార్థినీలు పాల్గొని జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచారని కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. విజేతగా నిలిచిన కబడ్డీ టీమ్‌ను అభినందించి భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలన్నారు. అలాగే విద్యార్థులు చదువులతో పాటు క్రీడారంగంలో సైతం రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ వి.జానకి, ఫార్మసి ప్రిన్సిపాల్ వాసుదేవమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వివిధ విభాగాల అధిపతులు, ఫిజికల్ డైరెక్టర్ వెంగల్‌రావు, సతీష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

మండల కేంద్రం చెన్నారావుపేటలోని శ్రీభ్రమరాంబ సమేత సిద్ధేశ్వరాలయం ఆవరణంలో గురువారం అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు వైభవంగా జరిగాయి. పూజారులు భువనేశ్వర్, సంతోష్, బిక్షమయశాస్త్రి, సాయిశాస్త్రి, శివకుమార్‌ల ఆధ్వర్యంలో ఆలయంలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది విజయగోపాల్‌రెడ్డి దంపతులు వేడుకల్లో ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఇందుకోసం భక్తులు తరళివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా హనుమాన్ విగ్రహాన్ని పంచామృతాలతో అభిషేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చరణల మధ్య పూజారులు విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గ్రామాన్ని గురిజాల ఎంపిటిసి పరిధిలో కలపడం సరికాదు

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



పాతముగ్ధుంపురం గ్రామాన్ని దూరంలో ఉన్నటువంటి గురిజాల ఎంపిటిసి పరిధిలో కలపడం సరికాదని సిపిఐఎం జిల్లా కమిటి సభ్యులు పరికి మధుకర్ అన్నారు. ఈ మేరకు సిపిఐఎం జిల్లా కమిటి ఆధ్వర్యంలో నర్సంపేట ఎంపిడివో కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిర్ణయాన్ని గ్రామస్తులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ప్రజల సౌకర్యార్థం పాలన ఉండాలి తప్పా ఇలా దూరంలో కలుపడం అన్యాయమన్నారు. పాతముగ్ధుంపురం గ్రామాన్ని పూర్తి స్థాయిలో చెన్నారావుపేట మండలంలోనే కొనసాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో సిపిఐఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామన్నారు. ఆ పార్టీ నాయకులు ఏనుగుతల నరేష్, జన్ను రమేష్, గడ్డమీది బాలకృష్ణ, వెంకన్న, నర్సింగరావు, కార్తిక్, ప్రభాకర్, రాజు తదితరులున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన రౌతు మనోహర్

*పరకాల ఫిబ్రవరి 13, (ప్రభాత వార్త )*

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన రౌతు మనోహర్ జీవితం నేటికీ ఆదర్శం అని, ఆయన ఆశాయ స్ఫూర్తి కోసం ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. పరకాలలోని సిపిఎం నేత రౌతు మనోహర్ 4వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటం, స్థూపానికి ఆయన సతీమణి, కుమారులు, రౌతు శ్రీరామ్, రమేష్, అజయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి జీ. ప్రభాకర్ రెడ్డి పూలమాలవేసి





నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పరకాల ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించి కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పాటుపడడంలో మనోహర్ కృషి ఎనలేనిదని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడ స్పందించే గుణం అయనదని, పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసి సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన మనోహర్ ఆశయ స్ఫూర్తితో నేటి యువత పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జీవనంలో ఆదర్శం మరణంలో ఆదర్శంగా నిలిచిన మనోహర్ లాంటి గొప్ప వ్యక్తి మన మధ్యలో లేకున్నా ఆయన కోరుకున్న నవ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయాలు వ్యాపారమైన నేటి రోజుల్లో నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం ఎర్రజెండా కోసం పాటుపడిన రౌతు మనోహర్ జీవితం నేటి యువతకు ఆదర్శం అని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడమే మనోహర్ కు నిజమైన నివాళి అని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రైతు మనోహర్ వర్ధంతి సందర్భంగా పరకాల ప్రభుత్వ పాఠశాలలో క్రీడోత్సవాలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయడంతో పాటు విద్యార్థులకు, పరీక్ష ప్యాడ్లు, కంపాక్స్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి, డి తిరుపతి, సీనియర్ జర్నలిస్ట్ లు దామెర రాజేందర్, కోగిల చంద్రమోళి, మాజీ మార్కెట్ డైరెక్టర్ నక్క చిరంజీవి, హనుమకొండ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్, పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ పట్టణ కార్యదర్శి సాయి తేజ, ప్రజా సంఘాల నాయకులు బి.సంపత్, ఆదం, కృష్ణంరాజు, సర్వేశం పాల్గొన్నారు.

## చికెన్ తినోచ్చట... విధేయంగా! కోళ్లకు వేరే వ్యాధియేనట !

*(పరకాల ప్రభాత వార్త )*

చికెన్ నిర్భయంగా తినొచ్చు నని సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు. గతంలో వచ్చిన బర్డ్ ఫ్లూ లాంటి వ్యాధితో నష్టపోయిన పౌల్ట్రీ ఫాం నిర్వాహకులకు కాస్త ఊరట కల్పించినట్లయింది. ప్రస్తుతం కొనసాగుతున్న కోళ్ల వరస మరణాలు నిర్వాహకుల కు అపార నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఇతర వ్యాధులు, కారణాలవల్ల వృత్తివత పడుతున్న కోళ్లను రక్షించుకోవడానికి ఆయా కోళ్ల ఫారాల వద్ద నివారణ చర్యలు చేపట్టాలని అధికారులు సూచనలు, ఆదేశాలు జారీ చేశారని సమాచారం. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా సరిహద్దు చెంత రహదారులపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేపట్టింది. కొత్త రకం వైరస్ కలిగిన కోళ్లను ఈ ప్రాంతానికి తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. దాంతో పరకాల ప్రాంత ప్రజలు కాస్తంత ఊపిరి పీల్చుకున్నారు. అసలే మినీ మేడారం జాతర సీజన్ కావడంతో మొక్కుబడులు తీర్చుకోవడానికి ఖికోడిఖి ముఖ్య అవసరం. భయాందోళనల్లో ఉన్న భక్తజనం నిర్భయంగా కోళ్లను కొనే పరిస్థితి వచ్చింది. మేడారంలోని సమ్మక్క సారక్క దేవతల చెంతకు వెళ్ళని వారు తమ తమ ఇండ్ల వద్దనే ఆ దేవతలకు కోడి, కొబ్బరికాయ సమర్పించి తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఇతరులు తగ్గడంతో సామాన్యులు సైతం కోళ్ల కొనుగోలు పట్ల ఆసక్తి చెబుతున్నారు. అత్యధికంగా రూ. 220 ఉన్న చికెన్ ధర రూ. 150కు తగ్గిందని అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇది మంచి తరుణమే!

## గ్రీన్ ఫీల్డ్ హైవే కి డిజిటల్ మార్కింగ్..!

### డిజిటల్ మార్కింగ్ తో భూ నిర్వాసితులు ఆందోళన..!!

*శాయంపేట,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

గ్రీన్ ఫీల్డ్ హైవే కి శాయంపేట మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో డిజిటల్ మార్కింగ్ చేశారు. గట్లకానిపర్తి గ్రామం మీదుగా సుమారు 2.8 కిలో మీటర్ల రోడ్డు వేడుల్పుని గుర్తించి మార్కింగ్ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే



కి మార్కు చేస్తుండగా, మేము పంటలు పండించుకునే భూమి, భూమి కోల్పోతున్నందున బహిరంగ మార్కెట్ ధర చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. మాకు న్యాయం చేసే వరకు మార్కింగ్ చేయవద్దని, రైతులు అధికారులతో అన్నారు. దీంతో కొంత ఉద్రిక్తత ఏర్పడింది. శాయంపేట సీఐ రంజిత్ రావు, శాయంపేట ఎస్సై పరమేష్ జోక్యం చేసుకొని, పరకాల ఏసీపీ సతీష్ బాబు సలహా మేరకు రైతులను శాంతింపజేసి నష్టపోకుండా సంబంధిత అధికారతో మాట్లాడి పంట నష్ట పరిహారం ప్రభుత్వం నుండి ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళనని విరమించారు. ఈ కార్యక్రమంలో శాయంపేట తహసిల్దార్ కల్వాల సత్యనారాయణ, ఏఆర్ఐ రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## JEE మెయిన్స్ ఫలితాల్లో ఆదర్శ స్కూల్ విద్యార్థుల ప్రతిభ!

*ప్రభాతవార్త హన్మకొండ ఫిబ్రవరి 13 :*

రినిని మెయిన్స్ 2025 మొదటి విడత ఫలితాల్లో ఆదర్శ హై స్కూల్ ఎక్సైజ్ కాలనీ, హనుమకొండ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని డైరెక్టర్లు ఆర్. నాగేశ్వరావు, నరసింహారావు శ్రీపాల్ లు తెలిపారు. ఎం రాజా వర్షిత్ రెడ్డి 99.81, కే.హాసిని 99.30, ఏ.సాయి అశ్విక 99.57, ఎన్ సాయి చార్మిల 98.75 పర్సంటేలు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు పుష్పగుచ్చాల అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణం కోసం కాంట్రాక్టర్ కామిడి చేయూత

*కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



కాటారం మండలం ధన్వాడ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణం పున:ప్రారంభంలో భాగంగా ప్రముఖ కాంట్రాక్టర్ కామిడి వెంకట్ రెడ్డి ఆలయ నిర్మాణం కోసం తనవంతు సాయంగా సిమెంట్ బస్తాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ధన్వాడ గ్రామ గౌడ సోదరుల తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో సన్మానం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీటూరు రాజలింగు గౌడ్, మార్క రవి గౌడ్, మారగోని రాజబాపు గౌడ్, మరగోని గణపతి గౌడ్, కరెంగల వెంకట రాజం గౌడ్, బొడిగే గిరీష్ గౌడ్, చీకట్ల వెంకటేష్ గౌడ్, చీటురీ మహేష్ గౌడ్, చిటూరి రాజేష్ గౌడ్, బుర్రి సుధాకర్ గౌడ్, చీకట్ల సుధాకర్ గౌడ్, పల్లె శ్రీకాంత్ గౌడ్, చల్లా వెంకట్ రెడ్డి, బోడ నరేష్, తొగరి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదింపజేసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

*కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని తెనుగువాడలో బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ సోదరుడు జోడు లక్ష్మి సత్యనారాయణల పుత్రిక ఆరాధ్య ప్రశాంత్ ల వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదింపజేశారు. టిఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకులు జక్కు రాకేష్, బిఆర్ ఎస్ పార్టీ కాటారం మండల యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్ తో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ పరామర్శ

*కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



కాటారం గ్రామ పంచాయతీ లోని సబ్ స్టేషన్ పల్లెకి చెందిన తోట రవి గత వారం క్రిందట రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్ల కోల్పోయి హైదరాబాద్ లో చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకొని కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ రవి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తీసుకొని కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం ఉండాలని అన్నారు. అదేవిధంగా గారెపల్లి వస్త్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల అశోక్ పలు ఆరోగ్య సమస్యలతో హైదరాబాద్ లో చికిత్స చేసుకొని ఇంటికి వచ్చిన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అశోక్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమీర్ ఖాన్, ఆత్మకూరి కుమార్ యాదవ్, పున్నం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జిఎంను కలిసిన ఐఎన్టీయూసీ నాయకులు

*కోల్ బెల్ట్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ మరియు ।విగిగేది సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశానుసారం భూపాలపల్లి స్థానిక జీఎం కార్యాలయం నందు భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో జనరల్ సెక్రటరీ గా నియామకమైన పశునుటి రాజేందర్ నియామక పత్రమును భూపాలపల్లి జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అందజేస్తు పసునుటి రాజేందర్ ను జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పరిచయం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ శ్రీ రత్నంసమ్మి రెడ్డి, సెంట్రల్ సెక్రటరీ నరెడ్ల సంపత్, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం , భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రాజ్య లక్ష్మి, సెంట్రల్ సెక్రటరీ మహిళా విభాగం సభ్యులు శ్వేత, బ్రాంచ్ కార్యదర్శి షేక్ హుస్సేన్, భూపాలపల్లి ఏరియా మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ శ్రీ గడిపే చక్రపాణి, యూనియన్ ఏరియా హాస్పిటల్ పిట్ సెక్రటరీ మహబూబి, ఐ ఎన్ టి యు సి నాయకులు సమ్మిరెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, బండాబాపు, మండల శ్రీనివాస్ , బ్రాంచ్ సెక్రటరీ కె రాయమల్లు, పిట్ సెక్రటరీ లు పొనగంటి కృష్ణ, చిరుత లక్ష్మి సత్యనారాయ ణ బండి శ్రీనివాస్, నాయకులు సోతుకు సమ్మయ్య , ఎం శ్రీనివాస్, గంధం సంతోష్, రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఓసీ త్రీలో వరుస ప్రమాదాలు

### డిటోనేటర్ పేలడంతో తప్పిన పెను ప్రమాదం

### డంపర్ బోల్తా పడి విరిగిన డ్రైవర్ చేయి

### సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలింపు

*గణపురం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

మండలంలోని బస్వరాజుపల్లి శివారులోని సింగరేణి ఓపెన్ కాస్ట్ త్రీ లో వరుస ప్రమాదాలు చోటు చోటు చేసుకుంటున్నాయి. సింగరేణి ఓసీ త్రీ లో బ్లాస్టింగ్ జరిగిన సమయంలో ఒక ప్రాంతంలో డీటోనేటర్ పేలక పోవడంతో అధికారులు అలాగే వదిలి వెళ్లిపోయినట్లు సమాచారం. దీంతో గురువారం ఉదయం డిటోనేటర్ పేలని పని ప్రదేశంలో మిషన్ ఆపరేటర్ మట్టిని తవ్వుతున్న క్రమంలో ఒక్కసారిగా డిటోనేటర్ పేలడంతో విధులు నిర్వహించే కార్మికులు భయభ్రాంతులకు గురయ్యారు. పనిచేస్తున్న కార్మికులకు వాల్వో డంపర్లు అడ్డం ఉండటంతో మట్టిని తీస్తున్న మిషన్ అద్దాలు పలిగి ఆపరేటర్ కు స్వల్ప గాయాలతో బయటపడ్డట్లు తెలిసింది. అదే విధంగా బుధవారం రాత్రి వాల్వో డంపర్ డివైడర్ ను ఢీకొని బోల్తాపడడంతో డ్రైవర్ చేయి విరగడంతో స్థానిక సింగరేణి ఏరియా హాస్పిటల్ లో చికిత్స అందజేస్తున్నట్లు సమాచారం. గత నెల రోజుల క్రితం డంపర్ లు ఢీకొని డ్రైవర్ మృతిచెందగా ఓపెన్ కాస్ట్ త్రీ లో వరుస ప్రమాదాలు చోటు చోటు చేసుకుంటున్నాయి.

## డీటీఎఫ్ కాటారం మండల కార్యవర్గం ఎన్నిక

*కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) కాటారం మండలశాఖ నూతన కమిటీని మండలకేంద్రంలో గురువారం ఎన్నుకున్నారు. డీటీఎఫ్ మండలాధ్యక్షుడిగా రాజేశం, ప్రధాన కార్యదర్శిగా రాజు నాయక్, ఉపాధ్యక్షులుగా గణపతి నాయక్, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, కార్యదర్శులుగా మోహన్, సురేష్, నాగరాజు, నర్సయ్యలు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి భోజ్యా నాయక్, జిల్లా కౌన్సిలర్లు రమణారెడ్డి, ఇంద్రరేఖ, కరుణాకర్ రావు, లక్ష్మణ్ నాయక్ లు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పీఆర్సీని అమలు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న డీఏలు, మెడికల్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. డీటీఎఫ్ ఆడిట్ కమిటీ కన్వీనర్ క్రుష్ణవేణి, సభ్యులు సడువలయ్య, పర్వీన్లు పాల్గొన్నారు.



## కేయుకు పేటెంట్ హక్కులు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :*



మేథో సంపత్తి హక్కులు (ఐపీఆర్)లో భాగంగా కాకతీయ యూనివర్సిటీ ఐ.పి.ఆర్ సెల్ నుంచి ఫార్మసీ అధ్యాపకులు, ఆచార్య ఎన్.ప్రసాద్, ఫార్మసీ విభాగ పరిశోధకురాలు దుర్గా పోలటే వారి సారథ్యంలో "ఎ కో క్రిస్టల్ టు ఇన్క్రీస్ ద బయోఅవైలబిలిటి ఆఫ్ కర్క్యూమిన్ అండ్ ద ప్రిపరేషన్ మెథడ్ థియరీ ఆఫ్" అనే అంశంపై పేటెంట్ పొందినట్టు, దీనికి సంబందించిన పేటెంట్ సర్టిఫికేట్, న్యూ ఢిల్లీ కంట్రోల్ అఫ్ పేటెంట్స్, ఇండియన్ పేటెంట్ ఆఫీస్ నుంచి అందినట్టు, దీని కాలవ్యవధి 20సంవత్సరాలకు ఉనట్టు, భవిష్యత్‌లో దీనికి సంబందించిన హక్కులు కాకతీయ యూనివర్సిటీ పేటెంటి" గా యూనివర్సిటీకే దక్కుతుందిఅని కాకతీయ యూనివర్సిటీ ఐ.పి.ఆర్.సెల్ సంచాలకులు ఆచార్య ఎన్.ప్రసాద్ తెలిపారు. ఆచార్య ఎన్.ప్రసాద్, ఫార్మసీ విభాగ పరిశోధకురాలు దుర్గా పోలటే లను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అభినందించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు వారిని అభినందించారు.

## నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపుకు కేయూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :*




ఈనెల15 నుంచి 21మధ్య కేరళలోని పాలక్కాడ్, లీడ్ కాలేజీ అఫ్ మానేజ్మెంట్, తిరువనంతపురం జాతీయ సేవపథకం రీజియన్ అధ్వర్యంలో సంయుక్తంగా జరుగు నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు కు కాకతీయ విశ్వవిద్యాలయ టీంను ఎంపిక చేసినట్టు విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అబినందిన్చినట్టు ఆచార్య ఈసం నారాయణ తెలిపారు.

## పార్టీల ప్రతినిధులతో సమావేశం

*పర్వతగిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో అధ్యక్షతన అన్ని పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఎంపిటీసీల ఓటర్ లీస్ట్, పోలింగ్ స్టేషన్ వివరాలపై ప్రతినిధులకు తెలియజేశారు. ఇందులో పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ తరుపున బొట్ల కనకరాజు, బిఆర్ఎస్ తరుపున ఎర్రబెల్లి రాజేశ్వరరావు, బిజెపి తరుపున వినోద్, సిపిఎం తరుపున యాకుబ్‌లు పాల్గొన్నారు.

## పర్వతగిరి జడ్పిహెచ్ఎస్‌లో ఆంగ్ల బాషా దినోత్సవం

*పర్వతగిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో జడ్పిఎస్ఎస్ పర్వతగిరి పాఠశాలలో భారత కోకి సరోజిని నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఆంగ్లబాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు, సరోజిని నాయుడు చిత్రపటానికి పూజలమాల వేసి నివాళ్లర్పించారు. ప్రతి పౌరుడు ప్రపంచ పౌరుడిగా ఎదగాలంటే ఆంగ్లబాష నేర్చుకోవడం తప్పనిసరి అన్నారు. ఇప్పుడే ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాలను అందింపుచ్చుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని ఉద్భోదించారు. ఆంగ్లబాష ఉపాధ్యాయురాలు శాంతికిరణ్ మాట్లాడుతూ ఇంగ్లీష్ ఈస్ ద కి ఆఫ్ వరల్డ్ నాలెడ్డ్ అని ఇంగ్లీష్ కమ్యూనికేషన్ వల్ల ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఆంగ్ల ఉపాధ్యాయులు వి.పరుశురాములు, కే.మౌనిక విద్యార్థులకు స్టోరి టెల్లింగ్, సాంగ్స్, స్కిట్స్, టీఎల్ఎం, మొదలగు అంశాలపై ఆంగ్లబాషలో పోటీలు నిర్వహించి విజేతలకు మహుమతులు అందించారు. పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలన స్వర్ణ యుగం..

## కేసీఆర్ మోనం... చంద్రబాబు, వైయస్సార్ కు తెలుసు.
## తెలంగాణ కోసం పరితపించే నాయకుడు కేసీఆర్
## శాసనమండలి పక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి
## అందరికీ అండగా...గులాబీ జెండాహామీల అమలు కోసం ప్రజల పక్షాలన

*ఫిబ్రవరి 13, ప్రభాతవార్త బాలసముద్రం :*

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నాయకుల విస్తృతస్థాయి సమావ్నేశ జరిగింది. ఈ సందర్భంగా శాసనమండలి బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ... కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. 1 సంవత్సర కాలంలో అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసింది. బీసీల కోసం నిబద్ధతతో ఆలోచనలు చేసిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. బీసీల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టింది నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం, బీసీల అభ్యున్నతి, రాజకీయ ప్రాతినిధ్యం గురించి కేసీఆర్ గారి హయాంలో నేను, వినయ్ , బీఆర్ఎస్ బృందం తమిళనాడులో జరుగుతున్న బీసీ రిజర్వేషన్లను అధ్యయనం, అమలు కాని అనేక హామీలు ఇచ్చి, ప్రజలను మోసం చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పాలించడం లేదు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అందరి ప్రజల జీవితాల్లో చీకట్లు కమ్ముకున్నాయని, దాన్ని గమనించిన కేసీఆర్ తన మోనం వీడి త్వరలోనే ప్రజల్లోకి వస్తున్నారు. కేసీఆర్ మోనం మాజీ ముఖ్యమంత్రులు వైయస్సార్, చంద్రబాబుకు తెలుసు. బీసీలకు కుల గణన, 42 శాతం రిజర్వేషన్ పై చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి, నెరవేర్చలేదు, కుల గణన విషయంలో కాంగ్రెస్ అనేక తప్పులు చేసింది. బీసీలకు ద్రోహం చేస్తే సహించబ్నో, బీసీల రిజర్వేషన్లు ఇతర అంశాల అధ్యయనం కోసం తమిళనాడు పర్యటనకు వెళ్లడం జరిగిందని, స్టాలిన్ ప్రభుత్వం ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడంతో తమకు సహకరించలేదు, అయినా అక్కడే రెండు రోజులు ఉండి పెరియార్ రామస్వామి ఆఫీసులో సమాచారం సేకరించడం జరిగింది. అక్కడి ప్రభ్నుత్వ స్థానిక సంస్థల్లో, ఉద్యోగాల్లో 62 శాతం బీసీలకు కేటాయిస్తుంది, బ్రిటిష్ కాలంలోనే కులగణన, బీసీ గణన చేశారని,75 80 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ శ్రేణి ప్రజలు గానే చూసింది, ఓటర్ల లిస్టులో 3 కోట్ల 35 లక్షల ఓటర్లు ఉంటే యూత్ కు సంబంధించిన వారు కోటికి పైగే ఉంటారు, లెక్కలు తప్పుగా చూపడం వలన బీసీ లకు కేంద్రం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలలో కోత విధిస్తుందని,కేంద్రం నుండి వచ్చే నిధులలో అన్యాయం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేరని, కార్మిక, కర్షక, మహిళలు, విద్యార్థులు ఎవరూ కూడా సంతృప్తిగా లేరు. ఒక్క సంవత్సర కాలంలో ఇంతగా దిగజారిన ప్రభుత్వం మన దేశంలోనే లేదు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీళ్లు,నిధులు ఎక్కడినుండి వస్తాయో అనే అనుమానాలు నుంచి ఏడాది కాలంలోనే ఎటువంటి సమస్యనైనా పరిష్కరించే దిశగా అన్ని సమస్యలు కెసిఆర్ పరిష్కరించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం స్వర్ణ యుగంగా వెలుగొంద్నిది, పశ్చిమ నియోజకవర్గంలో రాజకీయ దౌర్జ న్యాలు పెరిగాయని, బీఆర్ఎస్ పార్టీ వినయ్ భాస్కర్ చేసే ప్రతి కార్యక్రమానికి అగ్ర నాయకత్వం అండగా ఉంటుంది, శాసనసభలో, శాసనమండలిలో తాము మాట్లాడే మాటలకే ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి మంత్రులు తడబడుతున్నారు. మా ధ్యాస తెలంగాణను అన్ని రంగాల్లో ముందు ఉంచడం కోసమేనని, కేసీఆర్ ఏదైనా ఒక పని నిర్ణయం తీసుకుంటే దాని ఫలితాలు ప్రజలకు అందేలా ఉంటాయి, కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిని అటుకెక్కించింది. పరిపాలన చేతగాని దద్దమ్మలు కాంగ్రెస్ నాయకులు, నాడు తెలంగాణ అన్ని రంగాల్లో ముందుంటే నేడు తెలంగాణ అధోగతి పాలవుతోంది. కాంగ్రెస్ నాయకులు ఇక్కడ కమిషన్లు తీసుకొని ఢిల్లీకి సంచులు మోసుకుపోతున్నారు. కడియం శ్రీహరి నీకు డిప్యూటీ సీఎం పదవి ఇక్కడున్నటువంటి ప్రజల వల్లనే వచ్చిందని, కానీ ఏ పార్టీ పచ్చగా ఉంటే ఆ పార్టీలోకి నీవు,రేవంత్ రెడ్డి వెళ్లి అక్కడ చేరుతారు. ఉద్యమస్ఫూర్తితో కాంగ్రెస్ అరాచకాలకు అడ్డుకట్ట వేస్తాం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ లగచర్ల రైతుల భూములు చౌకగా గుంజుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది, రైతుల తరఫున బీఆర్ఎస్ పోరాడింది, విజయం సాధించింది. బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ లో కుల గణన చేసి 42 రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం, రాహుల్ గాంధీ దాన్ని అమలు చేయకుండా చట్టబద్ధత లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన పోరాటాల వల్లనే ప్రస్తుత ప్రభుత్వం రీ సర్వే నిర్వహించడానికి పూనుకున్నది. కవులకు, కళాకారులకు అందుబాటులో ఉండేలా కేసీఆర్ ఆశీస్సులతో, రామన్న సహకారంతో దాదాపు 90 కోట్ల బడ్జెట్తో కాళోజీ కళాక్షేత్రము నిర్మిస్తే, ఇప్పుడు వారు ఏదైనా కార్యక్రమం చేయాలంటే రూ.1,50,000 తీసుకుంటున్నారని, ఇది కవులకు,కళాకారులకు ఇబ్బందికరంగా ఉంటుంది. కవులకు,కళాకారులకు అందుబాటులో ఉండేలా కాళోజీ కళా క్షేత్రం ఫీజులు ఉండాలి, కాళోజీ కళా క్షేత్రం విషయమై కవులు, రచయితలు, కళాకారులు వచ్చి నన్ను కలిశారు, వారికి న్యాయం జరిగేలా, కళాకారులచే సమావేశం నిర్వహించి, కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తాను అని అన్నారు. దివ్యాంగుడు శ్రీధర్ రెడ్డి గత కొద్ది రోజులుగా వికలాంగుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. దళిత బంధు అప్లై చేసినవాళ్లు, పొందిన వాళ్లు సమావేశాన్ని నిర్వహించాలని కోరుతున్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు కూడా అనేక సమస్యలకు గురవుతున్నారు. గుడిసె వాసులు వేసుకున్నటువంటి గుడిసెలను తీసేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లో ఎండగట్టాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులకు గట్టిగా గుణపాఠం వచ్చేలా బుద్ధి చెప్తాం, గులాబీ జెండా అందరికీ అండగా ఉంటుంది. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, కార్పొరేటర్లు సోదా కిరణ్, అశోక్ యాదవ్, చెన్నం మధు, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్,కుసుమ లక్ష్మీనారాయణ, ఉడుతల సారంగపాణి,మేకల బాబురావు,కేశవ బోయిన అరుణా శ్రవణ్ కుమార్,వేణు, నాయకులు నార్లగిరి రమేష్, నయీముద్దీన్, సుంచు కృష్ణ, షఫీ, రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.










## స్థానిక సంస్థల ఎన్నికల్లో " గులాబీ " జెండా ఎగరాలి.

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి.

*శాయంపేట,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరాలని ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు.గురువారం పరకాల పట్టణంలోని జీఎంఆర్ గార్డెన్ లో శాయంపేట టిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి,మాజీ చైర్ పర్సన్ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ నాయకులు పోటీకి సిద్ధంగా ఉండాలని, గులాబీ జెండా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిఆర్ఎస్ నాయకులకు సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తయిన ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని, స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు.కులగణన పేరుతో ప్రజల్ని మభ్యపెడుతున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకి అందకుండా చేస్తున్నారని, 426 ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి



అమలు చేయలేదని, పొంతన లేని సమాధానాలతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.ప్రజలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, "ఆరు" గ్యారంటీలలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని ఇట్టి విషయాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ వల్పదాసు చంద్రమోళి, మాజీ ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, మాజీ సర్పంచ్ అరకిళ్ల ప్రసాద్, బిఆర్ఎస్వి జిల్లా నాయకులు కొమ్మల శివ, గోవిందపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు దాసి శ్రవణ్ కుమార్, యూత్ నాయకులు బేరుగు రాకేష్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, వైద్యుల తిరుపతిరెడ్డి, కరణ్ బాబు, దైనంపల్లి సుమన్, గజ్జి రాజు, గజ్జి రమేష్, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



## వాల్టా..ఉల్టా..!

### ఇష్టానుసారంగా వ్యవసాయ బోరు బావుల తవ్వకం
### పట్టించుకోని రెవెన్యూ, భూగర్భజల శాఖల అధికారులు
### భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం..!

*( పరకాల ప్రభాత వార్త )*

పరకాల డివిజన్ లో విచ్చలవిడిగా బోర్లు వేస్తూ వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తున్న వారిపై కనీస చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారు. వాల్టా చట్టం ప్రకారం బోర్లు వేసే సందర్భంలో తప్పకుండా సంబంధిత శాఖ ద్వారా అనుమతి తీసుకోవాలి. అయితే ఈ చట్టం కాగితాలకే పరిమితమైంది. విచ్చల విడిగా బోర్లు వేస్తుండడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ఇటీవల పంట పొలాలతో పాటు ఇండ్ల నిర్మాణానికి బోర్లు వేస్తున్న వారి సంఖ్య పెరిగింది. వంద మీటర్లలోపు దూరంలో రెండు బోర్లు వేయకూడదనే నిబంధనలున్నాయి. అయితే వీటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇష్టారాజ్యంగా బోర్లు వేస్తున్నారు. భూమికి చిల్లు పెట్టడమే కాదు జేబుకు చిల్లు పడుతున్నా లెక్క చేయడం లేదు.గ్రామ పంచాయతీలఅనుమతి లేనిదే బోరు వేయకూడదు. పర్యావరణానికి విఘాతం కలిగించవ ద్దు. ఎడాపెడా బోర్లు వేయొద్దు అని పేర్కొం టూ వాల్టా చట్టం గురించి రాస్తున్నా.. వాటిని అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారు. అనేక ప్రాంతాల్లో నీళ్లు లేవనే నిజం గ్రహించకుండానే బోర్ల తవ్వకానికి పూనుకొంటున్నారు. రైతులకు తోడు ప్రస్తు తం పట్టణంలో గృహ నిర్మాణాలు వే గం పుంజుకోవడంతో తాగునీటికి సైతం బో ర్లు వేసే వారి సంఖ్య పెరిగిపోయింది. బోరు లేనిదే ఇండ్ల నిర్మాణం చేపట్టమంటూ మేస్త్రీలు మొండికేయడంతో బోర్లు వేసిన తర్వాతే ఇం డ్ల నిర్మాణాన్ని చేపడుతున్నారు. బోరు యం త్రాల యజమానులు సైతం కనీస నిబంధనలను పాటించకుండా బోర్లు వేస్తున్నారు. అనుమతి పత్రం లేనిదే బోరు బండిని పంపకూడదు. కానీ యజమానులు మాత్రం పట్టించుకోవడం లేదు. పరకాల డివిజన్ లో నిత్యం బోరు వేసే యంత్రం చప్పుడు వినిపించని గ్రామాలు లేవంటే అతిశయోక్తి కాదు. విచ్చలవిడిగా బోర్లు వేస్తుండడంతో భూగర్భ జల మట్టం గణనీయంగా తగ్గిపోయింది. ఒక్కో బోరు 400 నుంచి 500 అడుగుల లోతు వరకు వేస్తున్నాఫలితం ఉండడం లేదు. చివరికి నీళ్లు పడకపోవడంతో రైతులకు అప్పులే మిగులుతున్నాయి. రైతులు ఈ బోర్లు వేయడానికి రూ. లక్ష వరకు ఖర్చు చేస్తున్నారు. ప్రజల అవసరం బోరు యంత్రపు యజమానులకు కాసుల పంట కురిపిస్తోంది. తలసరి నీటి లభ్యత 15 లీటర్లకు తగ్గితేనే భూగర్భ జలాలు పూర్తి స్థాయిలో అడుగంటినట్లు నిర్ధారిస్తారు. ప్రస్తుతం 40 నుంచి 60 లీటర్ల వరకు తలసరి నీటి లభ్యత ఉంది. రానున్న వేసవిలో బోరు బావులు, చేతి పంపుల నుంచి నీటిని అధికంగా వాడడం వల్ల భూగర్భ జలాలు తగ్గే అవకాశం ఉంది.ఇదిలా ఉండగా బోర్లు వేసి నష్టపోతున్న పేదరైతులకు అవగాహన కల్పిం చే చర్యలు చేపట్టడం లేదు.

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

## జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గా, గడ్డం రామక్రిష్ణ,, యం డి, అంజధ్ పాషలు ఎన్నిక

**ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** విశ్రాంత ఉద్యోగుల భవణములో జంపాల రవీందర్ గారి అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహసభలో 9, మందితో జిల్లా రైతు సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీని ప్రకటించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,,,పష్యపద్మ గారు,, అధ్యక్షులుగా, గడ్డం రామక్రిష్ణ,, ప్రధాన కార్యదర్శి యం డి, అంజధ్ పాష, ఉపాధ్యక్షులుగా బండి నర్సయ్య,, సహాయ కార్యదర్శి గా భట్టి సంతోష్,, కోశాధికారిగా జక్కుల అయిలయ్య,,, సభ్యులు గా బండారి శ్రీనివాస్, యం డి నాసర్,,వడి సారయ్య,గారలను ప్రకటించిన పష్య పద్మ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ అందరూ రైతాంగ ఉద్య మాలకు నాయకత్వం వహించాలని సమరశీల ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు, ఈ మహభలో పలు నిర్ణయాలు చేయడం జరిగినది,1), గోదావరి జలాలను ఈ ప్రాంతంలోని అన్ని ప్రధాన చెరువులకు అనుసంధానం చేయాలని,2), ములుగు మండలం లోని భోగ్గుల వాగు పైన డ్యాం నిర్మించాలని దాని ద్వారా పది గ్రామాల రైతులకు



సాగునీరు అందుతుంది అలాగే వర్షాకాలంలో రహదారి సౌకర్యం కూడా కలుగుతుంది,3), ములుగు నుండి రంగాయచెరువుకు వెలుతున్న పైప్ లైన్ ను పొట్లాపూర్ వద్ద గల ఏదుళ్ళ చెరువు దగ్గర చెక్ పాయింట్ పెట్టినట్లైతే ఆ ప్రాంతంలోని పదిగ్రామాలకు సాగునీరు అందుతుంది,,4),గోవిందరావుపేట మండల లోని లక్నావరం చెరువు నుండి మచ్చాపూర్ గ్రామ చెరువులకు కాలువ ద్వారా నీరు అందించాలని,5), తాడ్వాయి మండలం లోని నర్సాపూర్ వద్ద గల జంపన్న వాగు పైన ప్రాజెక్టు నిర్మించాలని, వాజేడు మండలం లోని క్రిష్ణాపురం వద్ద గల మొండికుంట ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని,, వెంకటా పురం మండలం లోని పాలెంవాగు ప్రాజెక్టు కాలువలు నిర్మాణం చేపట్టాలని,,6),ళీళీళీశి, కాలువలు పూడిక తీత పనులు పూర్తి చేయాలని,దాని ద్వారా నీటిని సరఫరా చేయాలని,,7), ఇంకా ఎన్నికల హామీలను పూర్తిగా అమలు చేయాలని,8),రైతు పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని,9), ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు 90, శాతం సబ్సిడీ తో రైతులకు అందించాలని,10), పోడు భూములకు గిరిజనుల తో పాటు గా గరిజనేతరులకు కూడా అటవీ హక్కుల పట్టాలు అందించాలని, తదితర తీర్మానాలు ఆమోదించడం జరిగినది, ఇవన్నీ పరిష్కారం అయ్యే వరకూ సమరశీల ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు ఈ మహభలో పాల్గొన్నవారు సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జునరావు గారు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్,మామిడల సమ్మిరెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు..

# ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి చొరవతో ములుగు జిల్లా పాఠశాలలను ఎంపిక చేసిన దిశా ఫౌండేషన్

ఇంగ్లీష్ బోధనలో మెలకువలను పెంపొందించే లక్ష్యం
మండలానికి 6 పాఠశాలలు (54) ఎంపి కపాఠశాలలను
పర్యవేక్షించిన బృందం
ఇంగ్లీషులో విద్యార్థుల ప్రతిభను అభినందించిన దిశా ఫౌండేన్





**ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి పానిని చొరవతో ములుగు జిల్లాలో దిశా ఫౌండేషన్ వారు ఈసీఐఎల్ వారి ఆర్థిక సహకారంతో మండలానికి ఆరు ప్రాథమిక పాఠశాలల చొప్పున జిల్లాలో 54 పాఠశాలలను ఎంపిక చేసి అందులోని ఉపాధ్యాయులకు ఇంగ్లీష్ బోధనపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రాథమిక పాఠశాలలో దిశ ఫౌండేషన్ వారు చేపట్టినటువంటి ఇంగ్లీష్ బోధనలో మెలకువలు విద్యా సంబంధ ప్రోత్సాహ కార్యక్రమాలను పర్యవేక్షించుటకు ఈసిఐఎల్ బృందం మురళీధర్ జనరల్ మేనేజర్, డాక్టర్ పి వేణుబాబు చీఫ్ మెడికల్ ఆఫీసర్, దుర్గాప్రసాద్ పర్సనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈరోజు ములుగు జిల్లాలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా బృందం సభ్యులు దిశా ఫౌండేషన్ వారు ములుగు జిల్లాలో దత్తత తీసుకున్నటువంటి పాఠశాలల్లో చేపడుతున్న కార్య క్రమాలను పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు మండలం లోని బండారుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రతిభను మరియు వారు ప్రదర్శించి నటువంటి నాటకాలను వీక్షించి విద్యార్థులను అభినందించడం జరిగింది. తదనంతరం ఇసిఐయల్ టీం మరియు దిశ ఫౌండేషన్ వారు జిల్లా కలెక్టర్ దివాకర గారిని కలిసి పాఠశాలల్లో ఈ కార్యక్రమం ద్వారా చేపట్టిన ప్రగతిని తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దిశా ఫౌండేషన్ ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, గుల్లపెల్లి సాంబయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా సరోజినీ నాయుడు జయంతి వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త**

పట్టణంలోని హరికిషన్ ఉప్పునపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరోజినీ నాయుడు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆంగ్లభాష దినోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు యు.జలపతి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఆంగ్ల భాష లో నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని తద్వారా ప్రపంచంలో విద్య ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఆంగ్ల భాష ఉపాధ్యాయులు కే శారద, బి సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అదేవిధంగా విద్యార్థులందరికీ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు ఆర్నకొండలో పాఠశాల ఉపాధ్యాయులు కాని గంటి రాజమోళి హరిత శ్రీకాంత్ ప్రార్థన అనిత లక్ష్మి కిషన్ మీనాక్షి విజయలక్ష్మి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు..



# ములుగు వార్త

# మినీ మేడారం జాతరలో ఉచిత వాటర్ బాటిల్ మరియు కూల్ డ్రింక్స్ పంపిణి

**ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**



తాడ్వాయి మండలం కేంద్రంలో గల మినీ మేడారం లో భూక్య జంపన్న టిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు విషయాన్నీ గ్రహించిన భూక్య జంపన్న గత రెండు రోజులనుండి 800 వాటర్ బాటిల్ లు దాహంతో వున్నా ప్రజలకు అందచేశారు. అలాగే సిబ్బందికి కూల్డ్రింగ్ కూడా అందచేశారు అలాగే మానవత్వం చాటుకున్న మన భూక్య జంపన్న సేవ చేయటంలో ప్రతి చోట ఉండి తనకు కుదిరినంత సహాయం చేస్తున్నారు అదేవిధంగా వివిధ కార్మికుల దాహన్ని తీర్చారు కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్. మండల పార్టీ అధ్యక్షులు దండుగుల మల్లయ్య, నార్లాపూర్ సర్పంచ్ సిద్ధబోయిన చిన్నక్క శివరాజ్ ఉప సర్పంచ్ అజ్మీర రతన్సింగ్ రైతు కమిటీ అధ్యక్షులు నల్ల మొక్క లక్ష్మి సమ్మయ్య సామాన్య కమిటీ సభ్యులు ఎడవల్లి మధుసూదన్ రెడ్డి,మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ములుగులో ఘనంగా ధ్యానోత్సవం

## హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో,శ్రీ రామచంద్ర మిషన్



ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :ములుగు జిల్లా కేంద్రంలో గత మూడు రోజుల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో ద్యానోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు పట్టణ కేంద్రం లోని పురుషులు, మహిళలు, యువకులు,పిల్లలు ప్రతీ రోజు 150 మందికి తగ్గకుండా హాజరయ్యారు. ఈ. కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు సిరికొండ బలరాం, సెయింట్ ఆంటోనీ స్కూల్ కరెస్పాండెంట్ కందాల రమేష్ లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆధునిక యాంత్రిక ఉరుకుల పరుగుల జీవన విధానంలో ఎదురయ్యే మానసిక ఒత్తిడి, ఆందోళను సులువుగా అధిగమించేందుకు ధ్యానం ఒక గొప్ప సువర్ణావకాశం అన్నారు. ఈ ద్యానోత్సవం లో హార్ట్ ఫుల్ నెస్ భూపాలపల్లి జిల్లా కోఆర్డినేటర్ ఒడ్నాల శ్రీనివాస్ ,మాధవి, పడమటి నరేష్,మాకుల సంతోష్ , తిరుమలేష్,తిరుపతి రావు, ప్రమీల, సవేరా, లీల, సంగ రంజిత్ కుమార్ , సిరాజ్ తదితర. సభ్యులు పాల్గొన్నారు. ఈ మూడు రోజుల దినోత్సవం నేర్చుకోవడం ద్వారా ప్రజలకు ఒత్తిడి లేని ఆరోగ్యకర జీవితాన్ని కొనసాగించడానికి బావుంది అని వచ్చిన ప్రజలు అన్నారు. ములుగు పట్ట కార్యక్రమాన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# గద్దెకు చేరిన సమ్మక్క,,!!

**ఎట్టకేలకు గుడిలో ప్రత్యేక పూజలు,,**

**ఊరి గుడి నుంచి గద్దెపై రాత్రి 8,00 గంటలకు చేరెను,,**

**పూజారుల సంఘం అద్యక్షులు జగ్గారావు అద్వర్యంలో నిర్వహన,**

**దేవునిగుట్టలో కంకవనం ఊరిగుడికి పూజారులూ చేర్చె,**

**సాయంత్రం ఆకంకవణంకు ప్రత్యేక పూజలతో పయనం..**

**నేడు దేవతలకు మొక్కులు.**



**తాడ్వాయి ప్రభాతవార్త (13 ఫిబ్రవరి)** భక్తులు కోరినకోర్కెలు తీర్చె సమ్మక్క తల్లి ఆగమనం మహజాతరకు అయితె చిలకల గుట్టనుంచి గద్దెపైకి తరలిచేది. కాని మినిమేడారం జాతరకు గుట్టనుంచి కాకుండాఊరిలోని సమ్మక్క గుడిలో కంకవణంకు పూజారులు పూజలతర్వాత ఆవనాన్ని గురువారం రాత్రి పూజారులు, పెద్దలు, డోలివాయిద్యాలతో తరలిగద్దపైకి చేరుకుంటారు. గద్దెపైన దేవతను ప్రతీష్టలో మొక్కులు సమర్పించుతారు. ఈరోజంతా ఉపవాస దీక్షల్లో ఉన్నారు. సమ్మక్కగుడిలో ప్రత్యేక పూజలు,,!! ఖి పూజారులు, గ్రామపెద్దలు కలిసి గుడిలో పూజలుచేసి జనప నారను అటుకు పైపెట్టి దూప,దీపనైవేద్యం చేశారు.అనంతరం పూజారులంతా సమావేశమై మాట్లాడుకున్నారు. ఆ తర్వాత పూజారులు రహస్యసమావేశం నిర్వహించారు. గద్దెలవెనుక గల గడిలో ఈసమావేశం జరుగుతుంది. గురువారం ఉదయమె గ్రామస్తులు, భక్తులు లేవకు ముందే గద్దెలవద్ద పూజలు చేసి ఇండ్లకు వెల్లారు. ఆడబిడ్డలు గుడిని ఎర్రమట్టితో అలంకరించారు. పసుపు, కుంకుమలతో అంగరంగ వైభవంగా చేశారు. దీంతో ప్రధాన ఘట్టం ప్రారంభం అయింది. అమ్మవారు గద్దెకు,,!! ఖి సమ్మక్కపూజారులు ఊరిలోని గుడిలో మొక్కులు రాత్రి గంటలకు సమర్పించారు డొలివాయిద్యాలతో పయనమై ఆడంబరంగా చౌరస్తాకు చేరుకున్నారు. దు ష్టక్తులు తగలకుండా ఉండెందుకు దేవతపై నుంచి దిష్టితీసి మూలరోడ్డుపై విడుస్తారు. ఆతర్వాత గద్దెకు చెర్చెను. ప్రదాన ఘట్టం పూర్తయింది.ఈకార్యక్రమంలో పూజారుల సంఘం అద్యక్షులు సిద్దబొయిన జెగ్గారావు, కొక్కెర కృష్ణ, వసంతరావు, మునెందర్, స్వామి, బోజారావు, జనార్ధన్, దోబెనర్సింగరావు, సమ్మయ్య, అనిల్ కుమార్, అరుణ్ కుమార్ సమ్మారావు, సిద్దబోయిన వంశస్తులు ఆడబిడ్డలు తదితరులు. ఎదుర్కోలు బట్టలను సారలమ్మ పూజారులకు, పగిడిద్దరాజు పూజా రులకు, గోవింద రాజు పూజారులకు సమ్మక్కపూజారులు సమర్పించెను. ఇరుపక్షాల పూజా రులు దేవతాప్రసాదాలు తీసుకున్నారు. నేడు మొక్కులు,,,,!! ఖి సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు,గోవిందరాజు బుధ,గురు వారాల్లో మేడారంలోని గద్దెలకు చేరుకున్నారు. నేడు శుక్రవారం జాతరకు వచ్చిన లక్షలాది మంది భక్కులు అమ్మవార్లను దర్సించుకుని మొక్కులను సమర్పించారు. గద్దెల ప్రాంగణంలో కిక్కిరిసిన భక్తజనం ఉన్నారు. పోలీసులు క్యూలైన్లలో భక్తులను పంపిస్తున్నారు. ముఖ్యమైన ప్రాంతాలలో పోలీసులు బందోబస్తును ట్రాఫిక్ అంతరాయం లెకుండా పటిష్టచర్యలు చేపట్టారు.

# కాటాపురం హైస్కూల్ ప్రగతికి బాటలు

**విద్యాలో మండల టాఫర్లుగా రాణించె,**

**క్రీడల్లో రాష్టస్థాయికి ఎదిగెను**

**మాజిసర్పంచు పులినర్సయ కృషి, అమెరికా రవి చేయుత.**



**తాడ్వాయి ప్రభాతవార్త (13జనవరి)** మారుమూల గ్రామంలో హైస్కూల్ ఉన్నప్పుటికి విద్యార్థులు ఎందులోను తీసిపోకుండా ముందలో రాణిసు న్నారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కాటాపురం హైస్కూల్ అంటె ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలియని వారండరు. అంతసేరు కలిగిన ప్రభుత్వ హైస్కూల్ నడుస్తుంది. మట్టిలో మాణిఖ్యాలుగ విద్యార్థులు ఎదుగుతున్నారు. ప్రతిభగల విద్యార్థులు ఉన్నప్పుటికి చేయుత ఇచ్చేవాళ్లులేక పైకిఎదగ లేకపోతున్నారు. ఈవిషయాన్ని పెద్దపులి నర్సయ అమెరికా రవితో చెప్పగా అతను స్పందించెను. హైస్కూల్ విద్యార్థులకు మొదటగా ల్యాబ్ ట్యాప్ లను ఉచితంగా పంపిణిచేసెను. ఆతర్వాత క్రీడాసామాగ్రిని, ఇచ్చెను. ఇప్పుడేమె విద్యాబోదన సామాగ్రిని ఉచితంగా పంపిని చేశారు. హెడ్మాస్టర్ నుర్వహన ఎంతో కృసిచేసి హైస్కూల్ ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ఉపాద్యాయులు కృషి మరువ లేనిదని,అంటున్నారు. చిన్నపులి రవి కూడ పుట్టిపెరిగి చదువుకున్న పాఠశాలకు ఎంతో అభివృద్ధిచేయాలని అమెరికా రవి నిశ్చయించారు. ఈక్రమంలో కాటాఫురం హైస్కూల్ ను విద్యాభివృద్ధి, క్రీడల్లో ప్రగతిబాటలు వేయాలని ముందడుకు వేశారు. దీంతో హైస్కూల్ కుచేయుత అందించడం ప్రారంభించారు. ఈకారమంలో హైస్కూల్ ప్రగతి బాటలోకి వచ్చినట్లె అంటున్నారు. జిల్లాలోనె టాఫ్ గా ఎదిగి పేరుకీర్తులు రావాలని తల్లిదండ్లు కోరుతున్నారు. అమెరికా రవి పేరుకీర్తులు నిలబెట్టాలని ఆకాంక్షిద్దాం.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

**అక్రమంగా లారీలో తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత**

**సుమారుగా 6,12,000 రూపాయల విలువ**

**పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్**



**గోవిందరావుపేట ప్రభాత వార్త** అక్రమంగా లారీలో తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని గురువారం నాడు తన సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు పసర ఎస్సై అచ్చు కమలాకర్ తెలిపారు. గోవిందరావుపేట మండలం పసర గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మెద్దుల గూడెం గ్రామం గుండ్ల వాగు సమీపంలో జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో గుండాల నుండి మెద్దులగూడెం వైపు, వస్తున్న 14 టైర్ల లారీని పోలీసుల సిబ్బందితో కలిసి గోధుమ రంగు బస్తాలతో నిండి ఉండగా అన్మాస్పదంగా కనిపించడంతో వెంటనే లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని వివరాలు అడిగి తెలుసుకోగా పేరు ఆలూరు శ్రీనివాస్ సన్నాఫ్ లక్ష్మీనారాయణ ఆర్వో జగ్గయ్యపేట ఎన్టీఆర్ జిల్లా ఆంధ్ర ప్రదేశ్ అని వివరాలు తెలిపారని స్థానిక ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా లారీలో 300 క్వింటాళ్ల 60 కేజీల పిడిఎస్ రైస్ అక్రమంగా తరలిస్తున్నామని సుమారుగా 6 లక్షల 12 వేల రూపాయలు విలువ చేస్తుందని డ్రైవర్ అన్నారని ఎస్సై అన్నారు. రేషన్ బియ్యం పట్టుకున్నామని ఆయన తెలిపారు. ( ఏపీ 24 టి సి 1619) లారీని పసర పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లారీలో ఉన్న పీడీఎస్ బియ్యం ఎవరివి అని అడగగా అతని, పేరు నర్రా పెద్దలు, సన్నాఫ్ ముత్తయ్య, ఆర్ఓ, మంగళ గూడెం,ఖమ్మం జిల్లా అని డ్రైవర్ సమాచారం ఇచ్చారని ఎస్ఐ తెలిపారు. ఖమ్మం జిల్లా మహబూబాద్ జిల్లా ల చుట్టుపక్కల గ్రామాల నుంచి పిడిఎస్ బియ్యం తక్కువ ధరకు కొని మహారాష్ట్రలోని నాగపూర్ లో ఎక్కువ ధరకు అమ్ముతున్నామని నర్రా పెద్దలు విచారణలో తెలిపారని అన్నారు. వెంటనే వాటిని స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అచ్చు కమలాకర్ తెలిపారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత సైకిళ్ళు పంపిణీ

ప్రభాతవార్త ఏటూర్ నాగారం:




ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సూచన మేరకు రోటరీ క్లబ్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి లక్ష్మణ్ బాబు చేతుల మీదుగా విద్యార్థులు కట్ల భార్గవి ,ఎర్రల అలేఖ్య, కొమరె శెట్టి పూర్ణ సాయి, ఎండి సుహాన, రామదాసు నాగలక్ష్మి, లొట్టపెటల జ్ఞానలహరి ,పేద విద్యారు ్థలకు గురువారం ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ స్కూలుకు వెళ్లాలంటే రెండు మూడు కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయడానికి విద్యార్థులకు ఇబ్బందిగా ఉండడం గుర్తించి విద్యార్థులు సైకిళ్లపై స్కూలుకు వెళ్లి మంచిగా చదువుకోవాలానే దేశంతో వారికి ఉచితంగా సైకిల్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు త్వరలోనే క్లబ్ ఆధ్వర్యంలో మరి కొంతమంది పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో పోరిక గోవింద నాయక్ కాకులమర్రి ప్రదీప్ రావు ,గడదాసు సునీల్ కుమార్ ,తాడూరి రఘు,కుమ్మరి చంద్రబాబు,జాడి బోజరావు,కావిరి చిన్నికృష్ణ, గండేపేల్లి నర్సయ్య, కన్నెబోయిన రాజు యాదవ్,చిప్ప నాగరాజు, దేపాక శ్రీరాముల




# రాజకీయ పార్టీలతో సమీక్షా సమావేశం

ప్రభాతవార్త ఏటూర్ నాగారం :



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాను సారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి రమాపతి అధ్యక్షతన గురువారం మండలంలోని వివిధరాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా 2025 ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో భాగంగ ఏటూర్ నాగారం మండల పరిధిలో గల తొమ్మిది ఎంపీటీసీలవారిగా, ఎంపీటీసీ ల పరిధిలోనిగ్రామ పంచాయతీ ల వారిగా ముసాయిదా పోలింగ్ కేంద్రముల జాబితా ఏర్పాటు పై ఏదైనా అభ్యంతరముల ఉంటే తెలపాలని సమావేశంలో సూచించారు ఇట్టి సమావేశములో రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రముల ఏర్పాటు గురించి ఏ లాంటి అభ్యంతరములు వ్యక్తం చేయలేదు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు చిటమట.రఘు (కాంగ్రెస్ మండల అధ్యక్షులు), .చక్రవర్తి (భారతీయ జనతా పార్టి, మండల అధ్యక్షులు), దావూద్ (సిపిఐ (యం), చంద్ర బాబు( బి.ఆర్.యస్) మరియు అన్ని రాజకీయ పార్టీల సభ్యులు ,మరియు .కుమార్, మండల పంచాయతీ అధికారి, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

ప్రభాతవార్త ఏటూర్ నాగారం



మహిళలు అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రేణుక అన్నారు స్థానిక డిగ్రీ కళాశాలలోసరోజినీ నాయుడు జయంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖిజాతీయ మహిళా దినోత్సవఖి కార్యక్రమమును కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రేణుక మరియు అధ్యాపక బృందం సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ సరోజినీ నాయుడు గొప్ప తనమును, మరియు మహిళల విద్యా సమీకృత అభివృద్ధికి ఆమె చేసిన కృషిని కొనియాడారు. ఆమె చేసిన కృషికి భారత జాతి ఆమె జన్మ దినమును జాతీయ మహిళా దినోత్సవం గా జరుపుకోవటం గర్వకారణం అన్నారు.మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, అప్పుడే వారు విజయాలు పొందగలరని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా సాధికారత కన్వీనర్ కనీస్ ఫాతిమా, ఎన్ఎస్ఎస్ సంధానకర్త . వెంకటయ్య, డాక్టర్ జ్యోతి, జీవ వేణి, మున్ని, సుమలత, భావన, సంపత్, రమేష్, భాస్కర్, అభిలాష్, శేఖర్ తదితర అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# డంప్ యార్డు నుండి పొగ దుమ్ము ధూళి వ్యాపించకుండా చర్యలు

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**మడికొండ డంప్ యార్డు ను క్షేత్రస్థాయిలో పరిశీలన....**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

డంప్ యార్డు నుండి దుమ్ము ధూళి వ్యాపించకుండా తగు చర్యలు చేపట్టనున్నట్లు బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే తెలిపారు. గురువారం బల్దియా అధికారులు స్థానికులతో కలిసి రాంపూర్ లో గల డంప్ యార్డ్ లో కమిషనర్ పర్యటించి డంప్ యార్డు లో దుమ్ము ధూళి పొగ రావడానికి గల కారణాలను స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకొని తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డంపు యార్డులో అంతర్గత చర్యల వల్ల మంట ఏర్పడినట్లయితే డంపు నుండి ఇతర ప్రాంతాలకు మంటలు వ్యాపించకుండా మండే చెత్తను అట్టి డంప్ నుండి వేరు చేయాలని ప్రతి నిత్యం మంటలను వెంటనే ఆర్పడానికి వీలుగా మూడు నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసుకొని అందుబాటులో ఉండాలని నీటి కొరత రాకుండా అక్కడే నీటి సంపుల ఏర్పాటు ఉండే విధం గా చూడాలని ఇప్పటికే కొనసాగుతున్న బయో మైనింగ్ ప్రక్రియ ను వేగవంతం గా పూర్తి చేయడం తో పాటు ఇప్పటికే 12 ఎకరాలలో బయో మైనింగ్ పూర్తయి నందున అక్కడి నుండి ఆర్ డి ఎఫ్ ఇతర వ్యర్థాలు త్వరితం గా తరలించి అట్టి భూమిని బల్దియా కు అందజేయాలని ఈ ప్రాంతంలో ఏపుగా పెరిగే యూకలిప్టస్ వంటి మొక్కలను నాటి ఈ ప్రాంతం పచ్చదనం ఉట్టిపడేలా సుందరీకరించాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు. చెత్తను వేరు చేసి డంప్ యార్డు ప్రాంతంలో గల షెడ్ ల యందు కంపోస్టు ను తయారు చేసేలా చూడాలని డంపు యార్డ్ యందు గల కాలువను పరిశీలించిన కమిషనర్ దాని ఔట్ లెట్ ఎటువైపు ఉందో పరిశీలించి అక్కడి నుండి వచ్చే నీరు కాలుష్యానికి గురికాకుండా తగు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర హెచ్ ఓ రమేష్ సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ ఈ ఈ లు మహేందర్ సంతోష్ డి ఈ సారంగం ఏఈ లు రామన్న సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ నిధి బకాయిలన్నీ వసూలు చేయాలి.


**అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు**

**ఆదాయ అభివృద్ధికే రుణాలు ఇవ్వాలి.**

*DRDDA డిఆర్డిఓ కౌసల్యాదేవి.*

*ఫిబ్రవరి 13 ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్:*

స్త్రీ నిధి అప్పు బకాయిలన్నీ సకాలంలో వసూలు చేయాలని అలాకాకుండా అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోక తప్పదని దీళిదిదీతి డిఆర్డిఓ కౌసల్యాదేవి వివో ఏ లను హెచ్చరించారు. గురువారం వరంగల్ జిల్లా డిఆర్డిఏ కార్యాలయంలో స్త్రీ నిధి బకాయి వివో ల వివో ఏలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి గౌరవ డిఆర్డిఓ కౌసల్యా దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల కొరకు స్త్రీ నిధి ద్వారా పొందిన రుణాలను సకాలంలో చెల్లించాలని లేనిచో సంబంధిత సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. వివో ఏలు నెలసరి సమావేశాలకు విధిగా హాజరై, క్రమం తప్పని పొదుపులో అప్పులు వసూలు చేసి సమావేశంలోనే అప్పు చెల్లింపులతోపాటు పుస్తకం నిర్వహణ జరిగేలా చూడాలని ఆదేశించారు విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. లోకోస్ డేటా ఎంట్రీ లక్పతి దిది ఆప్ లో ఆజీవిక రిజిస్టర్ నమోదును రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి డీపీఎంలు మునగాల దయాకర్ అనిత స్త్రీ నిధి ఆర్ఎం సైదిరెడ్డి మేనేజర్లు కపిల్ వివో ఏలు ఆకుల స్రవంతి రమ్య సుజాత ఇందిరా తదితరులు పాల్గొన్నారు.



# మరోసారి కుల గణన సర్వే బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

**16 నుండి ప్రజాపాలన సేవా కేంద్రాల్లో వివరాలు అందజేయాలి....**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

మొదటి విడతలో కుల గణనలో పాల్గొనని వారికి మరోసారి కుల గణన సర్వే లో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వివరాలు అందజేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ప్రజలను కోరారు. బల్దియా పరిధి లోని



ఖాజీపేట సర్కిల్ కార్యాలయం లో గురువారం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది విధుల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశం మేరకు గతం లో కుల గణన సర్వే ను నిర్వహించడం జరిగిందని ఇందులో పాల్గొనకుండా వివరాలు సమర్పి ంచని నగరవాసులు ఈనెల 16 నుండి నిర్వహించే గణన లో భాగం గా ప్రజా పాలన సేవ కేంద్రాలలో వారి వివరాలను సమర్పి ంచాలని ఇందుకోసం ప్రజల సౌకర్యార్థం కావాల్సి న ఏర్పాట్లను చేయాలని అధికా రులను ఆదేశించారు. రేషన్ కార్డులకు సంబంధించిన డేటా నమోదు శుక్రవారం (నేటి) లోగా పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లి1 జాబితాలో ఎంపికై అనర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలు నిర్ధారణ జరపాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు జి,రవీందర్, ప్రసన్న రాణి, ఐటి మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.

# కావ్యశ్రీ రెడ్డి ఆర్థికసాయం

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలోని చిన్నరామంచర్ల గ్రామానికి చెందిన వృద్ధుడు గంథమాల నర్సయ్య ఆకస్మికంగా తనస్వగృహంలో మృతిచెందడం జరిగింది. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ మహిళా విభాగం జనరల్ సెక్రటరీ పిన్నింటి కావ్యశ్రీరెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.4వేలు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి, గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ కరుణాకర్‌రెడ్డి, బచ్చన్నపేట మండలకాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కళ్లెం రమేష్, ఎడమల రాంరెడ్డి, కాసాల కరుణాకర్, మంగళపల్లి శ్రీనివాస్, గ్రామ మహిళా అధ్యక్షురాలు గొల్లపల్లి ఊర్మిళ, లక్ష్మయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

*పరకాల ఫిబ్రవరి 13( ప్రభాత వార్త )*

శ్రీ వేణుగోపాల స్వామి సహిత శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వార్షిక



బ్రహ్మోత్సవాల్లో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. గురువారం గీసుగొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి సహిత శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలలో రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తోలుత పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి సహకరిస్తానని, పరకాల నియోజకవర్గ ప్రజల పై శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎండు గంజాయి పట్టివేత

*ఐనవోలు,ప్రభాతవార్త*

ఎండు గంజాయిని పట్టుకుని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఐనవోలు ఎస్సై పస్తం శ్రీ నివాస్ గురువారం తెలిపారు.ఎ స్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వనమాల కనపర్తి గ్రామ



శివారులో సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ము గ్గురు వ్య క్తులు గ్రామ శివారులో ఎస్సారెస్పీ కెనాల్ వద్ద పోలీసు లను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు.ఈ క్రమంలో అనుమానం వచ్చి వారిని పట్టుకోగా వారి వద్ద నుండి 200 గ్రాముల ఎండు గం జాయి లభ్య మయింది.గంజాయి విలువ సుమారు రూ.5000 వరకు ఉంటు ందన్నారు.గంజాయిని పంచ ల సమక్షంలో స్వాధీన పరచుకొని సదర్ వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపా రు.

# ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేయాలి..

## కలెక్టర్ ప్రావిణ్య..

*ప్రభాతవార్త సుబేదారి:*

జిల్లాలో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పై నోడల్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయాలన్నారు. పోలింగ్ మెటీరియల్ సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్కు రెండు బాక్సులను సిద్ధం చేయాలి. ప్రతి రూట్ కు రెండు బస్సులను ఉండే విధంగా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, సీసీ టీవీలు తదితర సౌకర్యాలను పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తిచేసే విధంగా నోడల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందంతో పాటు ర్యాలీలను, సభలను వీడియో చిత్రీకరణ చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణ, నోడల్ అధికారుల విధులు, బాధ్యతలు, ఎన్నికల సంబంధించిన ఇతర అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి నోడల్ అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, ఇతర నోడల్ అధికారులతో పాటు తహసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



## ఓడితల ప్రణవ్ ని కలిసిన ఏఐసీసీ నేషనల్ జాయింట్ కోఆర్డినేటర్.ఉల్లంగుల యాదగిరి...

.ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ మధ్యప్రదేశ్ ఓ బి సి ఇంచార్జ్ ఊల్లెంగుల యాదగిరి తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఇనుగాల శ్రీనివాస్ మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ తో ముఖాముఖి మాట్లాడినట్లు వారు తెలిపారు స్థానిక సంస్థలు ఎంపీటీసీ జడ్పిటిసి వివిధ అంశాలపై చర్చించినట్లు వారు ఈ సందర్భంగా అన్నారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో విజయం దుందిమ మోగుతుందని కాంగ్రెస్ యించిన మాట నిలబెంట్టుకుందని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లోమొదటి ప్రాధాన్యత బిజెపికే ఇవ్వండి:

భీమదేవరపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపికే మొదటి ప్రాధాన్యత ఇవ్వండని కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు. మంగళవారం రోజున మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులోబిజెపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు హాజరై సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రాడ్యుయేట్స్ కోసం ఎంపీ బండి సంజయ్ తో పాటు పోరాటం చేసి జైలుకు పోయిన చరిత్ర , 370 ఆర్టికల్



కోసం పోరాటం చేసిన సామాజిక సేవకుడు బిజెపిఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డినిఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత గా ఓటు వేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు దొంగల కొమురయ్య మాచర్ల కుమార్, గుర్రాల లక్ష్మారెడ్డి, అంబిర్ కవిత, పృధ్విరాజ్ గౌడ్, దొంగల వేణు,గండు సారయ్య పెద్ద శివ శ్రీనివాస్, పృధ్విరాజ్ ,మేకల రాజు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

## పౌష్టికాహారం పై శిక్షణ

భీమదేవరపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోఆరోగ్యం పౌష్టికాహారం పై ఆరోగ్య కమిటీ సభ్యులకు శిక్షణ నిర్వహించడం జరిగింది. గురువారం రోజున మండల కేంద్రంలోని మండల సమైక్య ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డి ఆర్ డి ఓ సుధీర్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం, పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలని, ఆహారంతో పాటు ఆరోగ్యం పిల్లల పోషణ, గర్భిణీ స్త్రీలు పాటించవలసిన నియమాలను, రక్తహీనత పై అవగాహన అలాంటి అంశాల మీద వివో ఏలకు, సీసీలకు, ఆరోగ్య కమిటీ సభ్యులకుశిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రతి గ్రామంలో ప్రతి మూడు గ్రూపులకు శిక్షణ కార్యక్రమం అంశాలను వివరించి ఆరోగ్యం పై ఆహారంపై అవగాహన కలిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం దేవానంద్ అంగన్వాడి సూపర్వైజర్లు సీసీలు బాలసుందర్ కరుణాకర్ సదానందం సతీష్ నాగమణి మండల సమైక్య అంబాల శోభ రేవతి మండల సమైక్య సిబ్బంది అన్ని గ్రామాల వివోఏలు, అధ్యక్షులు ,ఆరోగ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## వేల గొంతులు లక్ష డబ్బు లకు సిద్ధం కండి:

### హుస్నాబాద్ ఇంచార్జ్ ఎమ్మార్పీఎస్ మాట్ల వెంకటస్వామి

భీమదేవరపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

హైదరాబాదులో జరిగే" వేల గొంతులు లక్షల డప్పుల" కార్యక్రమానికి సిద్ధం కండి అని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాటలు వెంకటస్వామి పిలుపునిచ్చారు. గురువారం రోజున ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్ల వెంకటస్వామి ప్రెస్ నోట్ ద్వారా పంపిన వివరాలు ప్రకారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపా అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎస్సీ వర్గ కరణ పోరాటయోధుడు మందకృష్ణ మాదిగ, ఎస్సీ వర్గీకరణ కోసంకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అగ్ర నాయకులను కలిసి సంప్రదింపులు జరపాలని గుర్తు చేశారు. త్వరలో హైదరాబాదులో జరిగే వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సర్వం సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు



## మూతపడ్డ స్టోన్ క్రషర్లు

### యజమానుల సమ్మెతో కంకర సరఫరా బంద్

### సంక్షోభంలో నిర్మాణరంగం

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

మైనింగ్ పాలసీపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ఆకస్మికంగా తనిఖీలు రెన్యువల్ ఫీజు పెంచడం 10 సంవత్సరములు ఇస్తున్నా రెన్యువల్సినీ రెండు సంవత్సరాలకు తగ్గించడం వలన ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న స్టోన్ క్రషర్స్ యజమానులు సమ్మె బాట పట్టారు. ఈ నెల 12 వ తేదీ




నుండి స్టోన్ క్రషర్లు మూతపడడంతో కంకర కష్టాలు మొదలయ్యాయి. కన్స్ట్రక్షన్ మెటీరియల్‌కు కొరత ఏర్పడి నిర్మాణ రంగం స్తంభించిపోయింది. రోడ్డు పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం రాయల్టీని భారీగా పెంచడడం, కొత్త నిబంధనల పేరుతో వేధింపులకు దిగడం, దీన్ని నిరసిస్తూ క్రషర్ల యజమానులు సమ్మెకు దిగడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రషర్లు బంద్ కావడంతో పనిచేసే వందలాది మంది కూలీలు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. కంకర సరఫరా ఆగిపోయింది. దీంతో రోడ్ల నిర్మాణ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కంకరతోపాటు ఇతర సామగ్రి ధరల పెరుగుదలకు అనుగుణంగా తమకు చెల్లింపులు జరిపేందుకు అధికారులు ఒప్పుకుంటేనే పనులు కొనసాగిస్తామని, లేకుంటే తమకు గిట్టుబాటు కాదని కాంట్రాక్టర్లు ఇప్పటికే అధికారులకు స్పష్టం చేశారు. కంకర, ఇసుక, రోబో శాండ్ ధరల పెరుగుదలతో నిర్మాణ రంగం స్తంభించింది. గతంలో 1,000కి లభ్యమైన టన్ను ఇసుక.. ఇప్పుడు 2,500 నుంచి 3 వేల వరకు పలుకుతున్నది. మైనింగ్ పాలసీ, సీనరేజి ఫీజు, పర్మిట్ ఫీజు, కాలుష్య నియంత్రణ మండలి, డీజీపీఎస్, ఈటీఎస్ విధానాలతో ఏర్పడిన సమస్యలతో విసిగివేసారి క్రషర్ యజమానులు సమ్మె బాట పట్టారు.

## సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

గూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

బంజారాల ఆరాధ్యదైవం శ్రీసంత్‌సేవాలాల్ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి ఎస్టీవిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు రామన్న, టిబిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భూక్య సురేష్‌లు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు ఈనెల 15 గూడూరులో నిర్వహించనున్న సేవాలాల్ జయంతి కార్యక్రమానికి తహసిల్దార్ స్వేత, డిటి కోమలలకు వారు ఆహ్వాన పత్రాలు అందజేసి ఆహ్వానించారు. సద్గురు సేవాలాల్ 286వ జయంతి మహోత్సవాలను గ్రామగ్రామాన నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, రాజేందర్, తరుణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.




## నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### పూర్తయిన సిసి రోడ్లు డ్రైనేజ్ ల పరిశీలన...

### భద్రకాళి బండ్ పై సుందరీకరణ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశం....

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు చేస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా చేపట్టిన సీసీ రోడ్లు డ్రైన్ల నిర్మిత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్మాణాలు ఉన్నాయో లేదో కొలతలు వేసి పొడవు వెడల్పు లను



పరిశీలించారు. ఈ సందర్భంగా ఏం జీ ఏం జంక్షన్ చేతి లో పాప స్టాచ్యు వద్ద, 21 వ డివిజన్ ఎల్బి నగర్ రహ్మత్ పుర తో పాటు 19 డివిజన్ కాశీ బుగ్గ ప్రాంతాల్లో నిర్మిత సి సి రోడ్ లను, ఎనుమాముల బాలాజీ నగర్ జంక్షన్ ఫౌంటెన్ ఏర్పాటు పనులు, ఆర్ టి ఓ ఆఫీసు వెనుక వైపు సాయినగర్ కాలనీ లో సి సి రోడ్ లు, డ్రైన్ లు, పెన్షన్ పుర లో సి సి రోడ్ పనులను, ఉర్సు గుట్ట ప్రాంతంలో గల ఎస్టీపి అప్రోచ్ రోడ్ పూర్తయిన పనులను కమిషనర్ పరిశీలించారు. అనంతరం భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్ బండ్ పై సుందరీకరణ పనులను జనవరి లోగా పూర్తి చేయాల్సి ఉండగా ఇంకను పూర్తి కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ నెల చివరి లోగా కాంట్రాక్టర్ పూర్తి చేసేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఈ ఈ శ్రీనివాస్ డిఈ లు రంగారావు, కృష్ణ మూర్తి రవి, కిరణ్, రాజ్ కుమార్ ఏఈ లు రాగి శ్రీకాంత్ ,హబీబ్ స్మార్ట్ సిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డిఆర్డిఓ కౌసల్య దేవి ఏడాది పాలన పూర్తి

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన సెర్ప్ సిబ్బంది.

ఫిబ్రవరి 13 ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్:

వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (దీళిదీతి) డిఆర్డి ఓ కౌసల్యా దేవి ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా గురువారం జిల్లా కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది కౌసల్యాదేవిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ కంసల్యాదేవి మాట్లాడుతూ సీఈవో దివ్య రంగరాజన్ కలెక్టర్ సత్య శాదాదేవి ఆదేశాలను సూచక తప్పకుండా పాటించుటకు నాకు అన్ని విధాల సమన్వయ సహకారం అందించిన ఉద్యోగులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే సంపూర్ణ సహకారాన్ని అందించి భవిష్యత్తులో జిల్లాను అన్ని విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలుపుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు దయాకర్ అనిత భవాని ఏపీఎంలు ధర్మేందర్ సుధాకర్ వేణుగోపాల్ జిల్లాలోని వివిధ మండలాల ఏపిఎంలు సీసీలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## లెక్కలు ఎలారాయాలో తెలుసు... మీలెక్కలు తీస్తాం..!!

### - కార్యకర్తలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోంది

### - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసుల గురించి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. జనగామలోపర్యటించిన సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడుతూ తమ పార్టీ కార్యకర్తలను వేధిస్తున్న వారిపేర్లను పింక్‌బుక్‌లో రాసుకుంటున్నామని, వారి లెక్కలు ఎలా రాయాలో తమకు తెలుసునని, అదేవిధంగా మీ లెక్కలు కూడా తీస్తామని, అధికారంలో వచ్చిన వెంటనే ఇంతకింత చెల్లిస్తామని హెచ్చరించారు. రైతు డిక్లరేషన్‌పై నిలదీస్తారనే ఉద్దేశంతోనే రాహుల్‌గాంధీ వరంగల్ పర్యటనను



ద్దు చేసుకున్నారని విమర్శించారు. సామాజిక మధ్యమాల్లో ఏ చిన్న విమర్శ చేసినా సీఎం రేవంత్‌రెడ్డి భయపడుతున్నారని, చిన్నపోస్ట్ చేసిన మరుసటి రోజు వారి ఇంటికిపోలీసులు వెళ్లి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇక అవకాశవాది అయిన కడియం శ్రీహరి తన అవకాశం కోసమే పార్టీమారారని, ఆయనను ప్రజలు క్షమించే ప్రసక్తే లేదని ఆమె పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్‌కు అనుకూలమైన తీర్పు వస్తుందన్న నమ్మకం ఉందన్నారు. ఉప ఎన్నిక వస్తే అన్నిస్థానాల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తుందని ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2500లు ఇవ్వకుండా స్కూటీలు ఇవ్వకుండా ప్రభుత్వం మహిళలను వేధిస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కళ్యాణలక్ష్మీతోపాటు తులం బంగారం ఇవ్వాల్సి ఉందేనని, ఆడబిడ్డలను మోసం చేసిన మహమ్మారి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రైతుభరోసా పేరిట రైతులను మోసం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ అందరికి కాలేదు కానీ పూర్తయ్యిందని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం అని విమర్శించారు. సంక్రాంతి నుంచి సన్నబియ్యం ఇస్తామని చెప్పి ఇంకా ఇవ్వలేదని, కాంగ్రెస్ అబద్దాలను ప్రజల్లో ఎండగడుతామన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం, మాజీ ఏఎంసీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, మాజీ కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ చిలువేరు సంపత్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు

*నర్మెట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :*

నర్మెట మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు అశేష భక్తజన సందోహం నడుమ గురువారం ఘనంగా ముగిశాయి. శివపంచాయతన సుబ్రహ్మణ్యం, ఆంజనేయ, ధ్వజ, నవగ్రహ సహిత శ్రీ కాశీవిశ్వనాథ లింగ ప్రాణప్రతిష్టలు, బలిదానం, మహానీరాజనం, ఆశీర్వచనం, మహా అన్నదానంతో పండుగ వాతావరణం నెలకొంది. కాగా, సాయంత్రం నిర్వహించిన భజన కార్యక్రమాలతో మండలకేంద్రం సరస్వతి భారతితీర్థ పురస్కార అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ పర్యవేక్షణలో అతినూరు పవన్‌కుమార్ సారథ్యంలో వేదపండితులు కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో పండితులు పార్నంది శ్రీనివాస శర్మ, ప్రయాగ నాగభూషణ శర్మ, పార్నందు సతీష్‌శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి, కార్యదర్శి జంగిటి అంజయ్య, కమిటీ సభ్యులు భజనమండలిలు భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## చిన్నబోయిన రాజును పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

*జనగామ రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :*

జనగామ మండలం పెంబర్తి గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు చిన్నబోయిన రాజును వారి నివాసంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వారిని



పరామర్శించారు. అనంతరం జనగామకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం, మాజీ ఏఎంసీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, మాజీ కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ చిలువేరు సంపత్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుకరవాణాకు పాల్పడితే కఠినచర్యలు తప్పవు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :*

అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్రనాయక్ అన్నారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి కోమల్ల టోల్‌ప్లాజా



దగ్గర అక్రమ ఇసుక రవాణకు అడ్డుకట్టగా చెక్‌పోస్టును ఏర్పాటు చేయగా డిసిపి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కొరకు ఇసుక లభ్యత అవసరమని, వాగుల నుండి ఎవరైనా అక్రమంగా ఇసుక తరలింపు జరుపకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఎవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ ఏసిపి భీమ్‌శర్మ, రఘునాథ్‌పల్లి, స్టేషన్‌ఘన్పూర్ సిఐలు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, వేణు, ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసీ అందచేత..

*నర్మెట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :*

నర్మెట మండలం వెల్దండకు చెందిన తుమ్మ సంపత్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన చికిత్స నిమిత్తమై రూ.1.25లక్షలు సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేశారు, కాగా, ఎల్ఓసిని గురువారం బాధిత కుటుంబానికి కిరణ్ కుమార్ అందజేశారు. కార్యక్రమంలో మార్గ మహేష్, గొడుగురాజు, ముక్తా ప్రవీణ్, ఉచ్చంతల సందీప్, గోల్కొండ భాస్కర్, ముక్క సంపత్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఆంగ్లంలో పట్టుసాధిస్తే విజయం మనదే

*రఘునాథపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :*

ఆంగ్లంలో పట్టుసాధిస్తే విజయం మనదే అవుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ అన్నారు. గురువారం మండలంలోని ఆదర్శ



పాఠశాలలో జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆంగ్లభాషపై శ్రద్ధ కనబరిచి నేర్చుకున్నట్లయితే ప్రపంచవ్యాప్తంగా ఎన్నోఅవకాశాలు అందిపుచ్చుకుని జీవితంలో ఎదగడానికి సాయపడుతుందన్నారు. విద్యార్థులకి వ్యాసరచన, గేయరచన ఉపన్యాస, పోస్టర్ మేకింగ్ విభాగాలలో పోటీలు నిర్వహించి విజేతలకి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందగట్ల గణేష్, ఉపాధ్యాయులు విజయ, సురేఖ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు..

### - 90మంది విద్యార్థుల గైర్హాజర్

### - 1046మంది విద్యార్థుల హాజరు

*జనగామ టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో 11వరోజు గురువారం స్పెల్ 3 ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయి. ఈసందర్భంగా జిల్లాలో జరిగిన మొదటి, రెండవ సెషన్‌లలో భాగంగా మొత్తం 1046మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా గురువారం జరిగిన ప్రాక్టికల్‌పరీక్షలకు జిల్లాలో మొదటిసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విభాగంలో 644మంది విద్యార్థులకు గాను 67మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 577మంది విద్యార్థులు హాజరయ్యారు. రెండవసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విద్యార్థులు 492మంది విద్యార్థులకు గాను 23మంది విద్యార్థులు గైరాజరు కాగా, 469మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం రెండుసెషన్‌లలో కలిపి 1136మంది విద్యార్థులకు గాను 90మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 1046మందివిద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఈసందర్భంగా ప్రాక్టికల్ పరీక్షలను (డీఐఈవో) జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే.జితేందర్‌రెడ్డి దేవరుప్పుల, కొడకండ్లలోని పలు పరీక్షాకేంద్రాలను సందర్శించారు. అలాగే జిల్లా పరీక్ష నియంత్రణ అధికారులు ఎస్.శ్రీనివాస్, వి.శేఖర్ స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గడ్ పరీక్షాకేంద్రాలను సందర్శించగా, ఫ్లయింగ్‌స్క్వాడ్ సభ్యులు జనగామ లోకల్, కొడకండ్ల పరీక్షా కేంద్రాలను సందర్శించారు.

## ఆర్థికసాయం అందించిన కోడూరు శివకుమార్‌గౌడ్

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన పేర్ని వెంకటయ్య- లక్ష్మీ దంపతుల కూతురు సహస్ర(నాగమణి) రాము యాదవ్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా రూ.5వేలు ఆర్థికసాయంను కోడూరు శివకుమార్ గౌడ్ అందించారు. ఈసందర్భంగా పేర్నివెంకటయ్య కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రె చంద్రయ్య, పారుపల్లి రాములు, మల్ల నాగయ్య, పోతరాజు ప్రవీణ్, తాళ్ల వెంకటేశం, పట్నం రాజయ్య, పేర్నిఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## నెక్కొండ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

*నెక్కొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

మండల కేంద్రం నెక్కొండ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీ.జాన్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి రత్నమాల మాట్లాడుతూ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం వల్ల విద్యార్థులలో స్వయం క్రమశిక్షణ, స్వయం



సామర్ధ్యలు, ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవం పెరుగుతుందని, ఉపాధ్యాయ వృత్తిలో ఉండే ఇబ్బందులు స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులు తెలుసుకుంటారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన నెక్కొండ గ్రామ వాస్తవ్యులు రిటైర్డ్ ఏడీ చల్లా రఘోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలు ఎంతో మెరుగైనవని, ఉపాధ్యాయులు కూడా నైపుణ్యం గలవారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఒక జత షూస్ ఇప్పిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా అబ్దుల్ రహమాన్, ఎంఈవోగా నగేష్, ఉపాధ్యాయులుగా సారిక, రాజేష్, వేణుగోపాల్, దర్శిని, రుక్సానా, అరవింద్, వెన్నెల, అనియా, అంజుమ్, స్వాతి, సన, పీఈటీలుగా అర్జున్, హర్షకుమార్, అరుణ్, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు బిక్షపతి, భారతి, మాలతి, కుమార్‌రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి

### -ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పైసా గణేష్

*నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో దేశవ్యాప్తంగా విద్యారంగానికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపించిందని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పైస గణేష్ మండిపడ్డారు. నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి జరిగిన తీవ్ర అన్యాయం గురించి నిరసన తెలియజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పైసా గణేష్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెల్లో విద్యా రంగానికి మొండి చేయి చూపిందని అన్నారు. విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు ప్రైవేటు శక్తులకు దారాదత్తం చేస్తూ మోడి ప్రభుత్వం విద్యారంగాన్ని కార్పొరేటీకరణకు, ప్రైవేటీకరణకు అడుగులు వేసే విధంగా కుట్రలు పనుతుందని అన్నారు. కొఠారి కమీషన్ ద్వారా పది శాతం నిధులు కేంద్రం విద్యారంగానికి కేటాయించి కానీ మోడి ప్రభుత్వం పది శాతం నిధులు కేటాయించకుండా విద్యారంగాన్ని వెనుకకు నెట్టి వేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. విద్యారంగానికి కేవలం 1,26,650 కోట్లు కేటాయించడం ద్వారా విద్యారంగంలో ఇప్పటికే దేశంలో పాఠశాల విద్యాకు నిధుల కొరత తీవ్రంగా వేధిస్తుంది ఈ నేపథ్యంలో పాఠశాల విద్యకు రూపాయలు 78,575 కోట్లు నిధులు ఇవ్వడం వల్ల సరికాదన్నారు. దీని వలన విద్యారంగంలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు ఎలా అందిస్తారని మండిపడ్డారు. ఇది విద్యారంగ సమస్యలను పరిష్కరించే బడ్జెట్ కాదని కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా ఈ బడ్జెట్ ఉందని అన్నారు. ఇప్పటికైనా విద్యారంగానికి పది శాతం నిధులు కేటాయించాలని అన్నారు. లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి, సాయి, జయేందర్, అఖిల్, జీవన్, రమేష్, ప్రవీణ్, చరణ్ పాల్గొన్నారు.



## రైస్ మిల్ యజమానులకు హమాలీ కార్మికులకు మధ్య కుదిన రేట్ల ఒప్పందం

*నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

డిసెంబర్ 21-24తో హమాలీ కూలి రేట్ల ఒప్పందం ముగియడంతో కార్మికులు డిమాండ్ నోటీసు అఖిలపక్ష కార్మిక సంఘాల సమక్షంలో



అందించారు. ఈ మేరకు గురువారం రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంధం నరేందర్, ప్రధాన కార్యదర్శి సింగిరికొండ మాధవశంకర్‌ల ఆధ్వర్యంలో చర్చలు జరిపి పాత రేట్లపై 12 శాతం పెంచే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘాల నాయకులు మోడెం మల్లేషం, కొల్లూరి లక్ష్మినారాయణ, గుంపెల్లి మునీశ్వర్, చింతం యాకన్న, బొల్లి శ్రీనివాస్, సిరిపెల్లి పోషాలు, గాదం రవి, గడ్డం శ్రీనివాస్, బాస రాజేందర్, మంద మల్లయ్య, గొర్రె ప్రశాంత్, రవి, జనార్ధన్, సదయ్య, రాజు, శ్రీనివాస్, దేవన్న, లచ్చిబాబు, రవికుమార్, ఈర్ల రాజు, ఐలయ్య, చంద్రమౌళి, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్టు భూమిలో అక్రమంగా బావి తవ్వకం

### -పలువురిపై కేసు నమోదు

*నెక్కొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

ఫారెస్టు భూమిలో అక్రమంగా బావి తవ్వకం చేపట్టిన పలువురిపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలోని నెక్కొండ కంపార్ట్మెంట్ సూర్యతండా శివారులో గురువారం చోటు చేసుకుంది. సెలక్షన్ ఆఫీసర్



సోమిరెడ్డి సరిత ఇచ్చిన దరఖాస్తు మేరకు ఎటువంటి అనుమతులు లేకుంటా హిటాచిలను ఉపయోగిస్తూ ఫారెస్టు జాగలో బాయిలు తీస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు వెళ్లగా రెండు హిటాచిలను నర్సంపేటకు తీసుకెళ్లిన క్రమంలో అవి తీసుకుపోనియ్యకుండా హిటాచి ఓనర్ అయిన ముత్యాల శంకర్, జగిత్యాల జిల్లా శ్రీనివాస్, సురేష్, సూర్యతండాకు సంబంధించిన భూక్య దేన్యా, భూక్య బాలాజీ, భూక్య వీరన్న, మూడు యాకయ్య మరికొంత మంది కలిసి ఫారెస్టు ఆఫీసర్ల విధులకు ఆటంకం కలిగించి వారిని చంపుతామని బెదిరించిన వారిపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అదేవిధంగా నాగారంలో రెండు హిటాచిలతో బాయిలు తవ్వుతుండగా వాటిని సీజ్ చేసి నర్సంపేట రేంజ్ ఆఫీసుకు తరలించారు. మిగతా వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

*దుగ్గొండి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

రాజకీయ పార్టీ నాయకులతో ఎంపిడివో డా.అరుందతి గురువారం సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో రాభోయే స్థానికసంస్థల ఎన్నికల గురించి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటి డైరెక్టర్ హింగె రామారావు, నాయకులు బొడిగె నర్సింహారావు, పొన్నం జనార్ధన్, సాంబయ్య పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

### నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఇసుక అక్రమ రవాణా పై నిరంతర పర్యవేక్షణ

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### ములుగు ఎస్పి శబరీష్. ఐపీఎస్

*మంగపేట ఫిబ్రవరి13, ప్రభాత వార్త.*

ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశించారు. ములుగు జిల్లాలోని మంగపేట పరిధిలో గల రాజుపేట, కత్తిగూడెం ఇసుక క్వారీలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్వారీలో గల ఇసుక నిల్వలపై ఆరా తీసి, క్వారీ ఆఫీసులో ఉన్న రికార్డు పుస్తకాలను పరిశీలించినారు. క్వారీలో పనిచేసే సిబ్బంది ఎవరైనా ఎటువంటి అక్రమాలకు పాల్పడిన, జీరో బిల్లులు,



డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్దానం లాంటి ఉల్లంఘన లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పరిధిలోని అన్ని క్వారీలలో అలాగే ఇసుక తవ్వకం జరిపే అవకాశం ఉన్న నదులు, వాగుల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి తనిఖీలో, ఏటూరు నాగారం సీఐ ఏ. శ్రీనివాస్, మంగపేట ఎస్సై టివిఆర్ సూరి, సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లంపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

*దుగ్గొండి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

మండలంలోని మల్లంపల్లి గ్రామంలో దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా డా.భరత్‌కుమార్ 81 మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. బీపీ, షుగర్, ఆరుగురికి రక్తపూత పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీటిని త్రాగి



అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. మన ఇంటి చుట్టు గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పగిలిన పెంకులు, సీసాలు, కొబ్బరి చిప్పలు, టైరుముక్కలు లేకుండా చూసుకోవాలన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఏఎన్ఎం కోమల, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా పదోన్నతులు పొందిన విజయ్‌కుమార్‌కు సన్మానం

*దుగ్గొండి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

ఎస్ఐ పదోన్నతులు పొందిన విజయ్ కుమార్‌ను శాలువాల తో గురువారం ఘనంగా సన్మానం చేశారు. మండల కేంద్రం స్థానిక పోలీస్టేషన్ లో విజయ్‌కుమార్ ఏఎస్ఐగా విదులు నిర్వహించి ఎస్ఐగా పదోన్నతులు పొందారని స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. భవిష్యత్‌లో ఎన్నో పదోన్నతులు పొందాలన్నారు. హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, పోలీసులు రాకేష్, కుమార్, శిరిష, నాగభవ్య, రాజు, వేణు, మురళి పాల్గొన్నారు.



# రైతుల ఒత్తిడి మేరకే ఎరువుల పురుగు మందుల విక్రయాలకు లింకు

**మన గ్రోమోర్ మేనేజర్ ప్రతాప్**

**ప్రభాతవార్త కథనంతో అందరికీ ఎరువుల పంపిణీ**

**ఆగ్రోస్ లో ఈ వ్యవహారం తప్పుడు ప్రచారం**



*చిట్యాల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:* మండల కేంద్రంలోని మన గ్రోమోర్ కేంద్రంలో రైతుల ఒత్తిడి మేరకే ఎరువుల విక్రయాలకు, పురుగుమందుల లింకు పెట్టింది వాస్తవమేనని మన గ్రోమోర్ సెంటర్ మేనేజర్ ప్రతాప్ అన్నారు. "ప్రభాతవార్తఖ కథనంతో రైతులందరికీ ఎరువుల బస్తాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. అయితే ఈ వ్యవహారంలో ఆగ్రోస్ ప్రమేయం ఏది లేదని రై తులు స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలో ని మన గ్రోమోర్ కేంద్రంలో ఎరువుల బస్తాలను అడిగిన ప్రతి రైతుకు ఇవ్వాల్సి ఉంది. దీనిని అతిక్రమించిన మన గ్రోమోర్ నిర్వాహకులు కేంద్రంలో నమోదు కాని రైతులకు ఎరువుల బస్తాలు ఇవ్వలేదు. పురుగుల మందు లు కొనుగోలు చేసిన రైతులకు ఎరువుల బస్తాలను ఇస్తామని చెప్పడం సరైంది కాదని మేనేజర్ వివరణ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఎరువుల బస్తాల విక్రయాలలో ఎ లాంటి అవకతవకలు జరగలేదని పేర్కొన్నారు. తమ కార్యాలయంలో రెగ్యులర్ గా ఎరువులు, క్రిమిసంహారక మందులు కొనుగోలు చేసిన రైతులకు కొరత లేకుండా ఇచ్చేందుకు ప్రయత్నించినట్లు చెప్పారు. ఇతర రైతులకు పూర్తిగా లేవనకుండా పరిమితికి మించి ఇవ్వలేదని ఒప్పుకున్నారు. ఎరువులను ఎ లాంటి బ్లాక్ చేయలేదని పేర్కొన్నారు. ఖప్రభాతవార్తఖ కథనంతో అవసరం ఉన్న ప్రతి రైతుకు ఏ రువుల బస్తాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. దీంతో రైతన్నలు ఖ ప్రభాతవార్త,కథనానికి వేనోళ్ళ పొగిడారు. నిజాలను నిర్భయంగా ప్రచురించిన ఖవార్త కథనానికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అయితే మండల కేంద్రంలోని ఆగ్రోస్ లో ఎ లాంటి అవకతవకలు జరగలేదని జిల్లా, మండల అధికారులు గ్రహించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఖప్రభాతవార్త ఖరెండు రోజులపాటు ప్రచురించిన కథనాలకు స్పందించిన మండల వ్యవసాయ అధికారి మన గ్రోమోర్ సెంటర్ కు వెళ్లి తనిఖీ చేసినట్లు తెలిపారు. రికార్డులను పరిశీలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిజమని తేలితే లైసెన్సు లు రద్దు చేస్తామని హెచ్చరించారు.

## కోట గుళ్ళ శిల్ప సంపదను ప్రపంచానికి చాటి చెప్పేందుకు పేరిణి

**నృత్య గురువు సందీప్సాంస్కృతిక శాఖ**

**ఆధ్వర్యంలో కోటగుళ్లలో పేరిణి నృత్యం చిత్రీకరణ**

*గణపురం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



కోటగుళ్ళ శిల్ప సంపదను ప్రపంచానికి చాటి చెప్పేందుకే పేరిణి నృత్యం చిత్రీకరించడం జరుగుతుందని హైదరాబాద్ కు చెందిన పేరిణి నృత్య గురువు సందీప్ అన్నారు.కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో పేరిణి నృత్యాలను గురువారం చిత్రీకరించారు. తెలంగాణ భాష సాంస్క ృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ సహకారంతో గురువు పేరిణి సందీప్ ఆధ్వర్యంలో 20 మంది కళాకారులు డైరెక్టర్ శ్రవణ్ విక్టరీ ఏపూరి పర్యవేక్షణలో 50 నిమిషాల నిడివితో పేరిణి నృత్యాలను చిత్రీకరించారు. ప్రభుత్వం ప్రత్యేకంగా కోట గుళ్లను ఎంపిక చేసి నూతన అంశాలను ప్రాతిపధికగా పేరిణి ప్రాముఖ్యతను భావితరాలకు అందించేలా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేరిణి నృత్యం గురువు సందీప్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కాకతీయుల శిల్ప సంపదను పరిచయం చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని సందీప్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన తెలంగాణ భాష సాంస్క ృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణకు పేరిణి నృత్య బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఎన్నికల నిర్వహణలో ఆర్వో సహాయ రిటర్నింగ్ అధికారుల విధులు కీలకం

**జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రావు**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*




గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఆర్వో, సహాయ రిటర్నింగ్ అధికారుల విధులు చాలా కీలకమని జిల్లా పంచాయతి అధికారి నారాయణ రావు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో భూపాలపల్లి, కాటారం డివిజన్ల కు సంబంధించిన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, మాస్టర్ ట్రైనర్లచే ఆర్వోలు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారుల యొక్క విధులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఆర్వో, ఏఆర్వోలు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం నియమ, నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అపుడే ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించగలరని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల విధులు చాలా కీలకమని, ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసిన రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు ప్రక్రియలో సమయ పాలన పాటించాలని, నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో తప్పనిసరిగా గోడ గడియారం ఏర్పాటు చేయాలని సూచించారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి రోజు వారి రిపోర్టును పంపించాలని స్పష్టంచేశారు. వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయించాలని అవి తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో నిబంధనలకు అనుగుణంగా పక్కాగా వ్యవహరించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో కేంద్రంలో జరిగే ప్రతి అంశాన్ని ఆర్ఓ డైరీలో వ్రాయాలని తెలిపారు. ఈ సమావేశంలో భూపాలపల్లి, కాటారం డివిజన్లకు సంబంధించిన ఆర్వోలు, సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.




## బీసీ రిజర్వేషన్ల పై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోరిగల శ్రీనివాస్**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు రిజర్వేషన్ లు 42 శాతం ఇవ్వడానికి చట్టబద్ధత కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని తెలంగాణ మేదరి(మహేంద్ర) సంఘం స్వాగతిస్తుందని మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోరిగల శ్రీనివాస్ అన్నారు. కుల గణన సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుండి 28 వరకు మరో అవకాశం ఇచ్చినందున అందరూ వారి సమాచారం ఇవ్వాలని కోరుతున్నట్లు ప్రకటించారు. మార్చిలో జరగబోయే అసెంబ్లీ సమావేశంలో 42శాతం ఇవ్వాలని తీర్మానం పెడతామని, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఢిల్లీకి తీసుకు వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకు వస్తామని చెప్పిన మాటలు నిలబెట్టుకోవాలని కోరుతున్నామన్నారు. బీసీలకు విద్యా,ఉద్యోగాలలో కల్పించిన విధంగా స్థానిక సంస్థలలో కూడా ఏబిసిడి వర్గీకరణ చేయాలని కోరుతున్నామన్నారు. బీసీ సర్వే సంపూర్ణంగా పూర్తి అయిన తర్వాత కులాల వారీగా పూర్తి వివరాలు మరియు ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితి పై సమగ్ర సమాచారం రాష్ట్ర ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేస్తున్నట్లు జొరిగల శ్రీనివాస్ తెలిపారు.

## మహిళల కోసం క్రచ్ ఏర్పాటు చేయాలి

*కోల్ బెల్ట్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

సింగరేణిలో మహిళా ఉద్యోగుల కోసం క్రచ్ ఏర్పాటు చేయాలని గత కొంతకాలంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేస్తుందని భూపాలపల్లి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య వెల్లడించారు. సింగరేణిలో కారుణ్య నియామకాలతో పాటు ఎక్స్ టర్నల్ నియామకాలలో క్లర్కులుగా మరియు వివిధ విభాగాలలో మహిళలు నియామకం అవుతుండగా, వారి పిల్లల కోసం క్రచ్ ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ గా డిమాండ్ డిమాండ్ చేస్తుందన్నారు. గతంలో అనేక మార్లు వినతి పత్రాలు ఇచ్చామని అయినప్పటికీ యాజమాన్యం క్రచ్ ఏర్పాటు చేయడంలో విఫలమవుతున్నదని దీనిపై గెలిచిన సంఘాలు సైతం స్ట్రక్చర్ సమావేశంలో చర్చిస్తామని చెబుతూ దాటవేస్తున్నారని ఆరోపించారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో అమల్లోకి తీసుకురావడానికి మాత్రం సుముఖత చూపడం లేదన్నారు. ఏరియాలో జిఎంలు మారుతున్న క్రచ్ ఏర్పాటు మాత్రం కావడంలేదని వేసవికాలంలో మహిళల పిల్లలకు సెలవులు ఇస్తే ఇంటి వద్ద వదిలి విధులకు హాజరవ్వడానికి ఇబ్బంది కలిగే అవకాశం ఉన్నదని కావున సానుకూల దృక్పథంతో ఆలోచించి కొత్తగా వచ్చిన జిఎం గారు స్పందించి వెంటనే క్రచ్ ఏర్పాటు చేయాలని కోరారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన కమిటీలో ప్రతి గని నుండి ప్రాతినిథ్యం కల్పించాలని ఆ కమిటీని కనీసం ప్రతి రెండు నెలలకు ఒకసారి అయినా సమావేశం ఏర్పాటు చేయాలని మరొకమారు యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు కంపేటి రాజయ్య వెల్లడించారు.

## టైలరింగ్ కోర్స్ పూర్తి చేసిన మహిళలకు ధ్రువీకరణ పత్రాలు అందజేత

*గణపురం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

మండలంలోని ధర్మారావు పేటలో సింగరేణి ఓపెన్ కాస్ట్ 3 ప్రభావిత ప్రాంతంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్స్ పూర్తి చేసిన మహిళలకు గురువారం ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవా సమితి కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. ఉచిత వృత్తి శిక్షణ కార్యక్రమాలు ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను అందుతాయని తెలిపారు.టైలరింగ్ కోర్స్ లో సాధించిన నైపుణ్యాన్ని వృధా చేయకుండా, నిరంతరం అభ్యాసం చేసి ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించాలని సూచించారు. సింగరేణి సేవా సమితి మహిళల సాధికారతకు ఉపాధి పరిమాణ కార్యక్రమాలు కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ కిషోర్,సేవా కోఆర్డినేటర్ ప్రవీణ్, టైలరింగ్ శిక్షకురాలు సుజాత, శిక్షణ పూర్తి చేసిన విద్యార్థినులు పాల్గొన్నారు.

# మల్యాల ఉద్యానవన కేంద్రాంలోనే హార్టికల్చర్ కళాశాల నిర్మాణం

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

*మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:*

మల్యాల ఉద్యానవన కేంద్రంలోనే హార్టికల్చర్ కళాశాల నిర్మాణం జరుగుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. గురువారం అట్టి స్థలాన్ని జిల్లా డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డితో కలసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మానుకోటలో హార్టికల్చర్ కళాశాల నిర్మాణంపై గత బిఆర్ఎస్ పాలకులు కుట్రలు చేస్తున్నారని ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా హార్టికల్చర్ కళాశాలను నిర్మించి తీరుతామన్నారు. కళాశాల స్థాపనకు భూస్థలాన్ని కేటాయించిన జెన్నారెడ్డి కుటుంబీకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఆరు నెలల్లో నిధులు మంజూరు చేసి 154ఎకరాల ఉద్యానవనంలో 20ఎకరాల భూమిని పరిశీలించామన్నారు. హార్టికల్చర్ కళాశాలలో స్థానికులకు 60శాతం రిజర్వేషన్ అందించేందుకు కృషిచేస్తామన్నారు. మల్యాల ఉద్యానవన



కళాశాల స్థాపనకు టిఆర్ఎస్ నాయకుల పోరాటం కేవలం స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధి కోసమే అన్నారు. తన అక్రమాలు బయట పడుతాయనే ఉద్దేశ్యంతోనే మాజీ ఎమ్మెల్యే బినామిలు మల్యాల ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే కబ్జాల కుట్రలను ఒక్కొక్కటిగా బయటకు తీసి అట్టి భూములను ప్రభుత్వానికి అప్పగిస్తామన్నారు. సర్వే నెంబర్ 551లో 35ఎకరాల భూమిని మెడికల్ కళాశాల నిర్మాణానికి కేటాయిస్తే 70ఎకరాలకు ట్రెంచ్ ఏర్పాటు చేసి 287బై సర్వేలపై తన కుటుంబ వారసుల పేరు మీద అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకున్నారన్నారు. అనంతరం శివారులో ఉన్న ప్రభుత్వ భూమిలో సేవాలాల్ గుడిని నిర్మించకుంటే తన భూమిలో గుడి నిర్మాణం చేశామంటూ మాజీ ఎమ్మెల్యే దొంగ సాక్షాధారాలు చూపుతున్నాడన్నారు. రానున్న ఎన్నికల్లో వీదుల్లో తిరుగనీయకుండా ఓటుతో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే సంత్ సేవాలాల్ జయంతిని ప్రతి గిరిజనుడు ఘనంగా నిర్వహించుకోవాలని, మానుకోట పట్టణంలో నిర్వహించే శోభాయాత్రలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అజ్మీర సురేష్‌నాయక్, మిట్టకంటి రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ భూక్య ఉమామురళినాయక్, జన్నారెడ్డి మురళిధర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

# గిరిజనులందరూ సేవాలాల్ మహరాజ్ జయంతిని నిర్వహించుకోవాలి

*కురవి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:*



ఈ నెల 15 నుండి 20వరకు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా నాయకులు మాలోతు కిషన్‌నాయక్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఫిబ్రవరి 15న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలన్నారు. సేవాలాల్ మహరాజ్ గిరిజనులకు దిక్సూచి లాంటి వారని, గిరిజనులు తండాలుగా ఏర్పర్చుకొని నివసించే విధంగా గిరిజనులను చైతన్య పరుచడంపై వారి సేవలను కొనియాడారు. సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బానోత్ దేవా, నాయకులు సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన

**- తెలంగాణ మార్కెటింగ్ అడిషనల్ డైరెక్టర్ పి.రవికుమార్**

*మహబూబాబాద్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ అడిషనల్ డైరెక్టర్ పి.రవికుమార్, వరంగల్ రిజీయన్ వ్యవసాయ మార్కెటింగ్ డిప్యూటి డైరెక్టర్ పద్మావతితో కలసి గురువారం మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌ను చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా మిర్చి యార్డులో రైతులతో మాట్లాడి సౌకర్యాలతో పాటు పంట సరుకు కొనుగోలు, డబ్బుల చెల్లింపుపై అడిగి తెలుసుకున్నారు. మార్కెట్‌లో రైతులకు చేపట్టాల్సిన సదుపాయాలను మార్కెట్ సిబ్బందికి వివరించి తగు సూచనలు చేశారు. మార్కెట్‌లో అదనపు షెడ్‌ల నిర్మాణం కోసం పాలకమండలి తీర్మాణం చేసి పంపిస్తే మంజూరికై కృషి చేస్తామన్నారు. మార్కెట్‌లో సిబ్బంది కొరత ఉందని తెలుపగా సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. వారి వెంట మార్కెట్ వైస్ చైర్మన్ మదన్ గోపాల్ లోయ, మార్కెట్ కార్యదర్శి షంషీర్, సూపర్ వైజర్ రమేష్, మార్కెట్ కమిటీ సిబ్బంది ఉన్నారు.

# ఎన్నికల సమయంలో ఎలాంటి ఆటంకాలు కలిగించొద్దు

**-రూరల్ ఎస్సై దీపిక**

*మహబూబాబాద్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:*



రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో ప్రజలు ఎలాంటి ఆటంకాలు సృష్టించవద్దని మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక అన్నారు. జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని వేంనూరు గ్రామంలో పంచాయతి ఎన్నికలపై అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ వలలో ఎవరు చిక్కుకొవద్దని, చిన్న పిల్లలకు ఫోన్‌లు ఇవ్వొద్దని సూచించారు. అతివేగం ప్రమాధకరం అని, సీటుబెల్టు, హెల్మెట్ ధరించి వాహనాలను నడుపాలని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్సై పి.నరేష్, ఏఎస్సై పి.రమేష్, కానిస్టేబుల్స్ అశోక్, లచ్చిరాం, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సమస్యల పరిష్కారంపై సదస్సు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:*

నేడు మండలంలోని రూరల్ విద్యుత్ ఏఈ కార్యాలయంలో విద్యుత్ సమస్యలపై ఎన్‌పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల చైర్‌పర్సన్ ఎన్.వి వేణుగోపాలచారి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సులో ఓవర్ లోడ్ డిటిఆర్, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌లు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు తదితర సమస్యలను పరిష్కరించనున్నారు. విద్యుత్ వినియోగదారులు ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు కార్యాలయానికి వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ మెంబర్ రమేస్, ఫైనాన్స్ మెంబర్ చరణ్‌దాస్, ఇండిపెండెంట్ మెంబర్ ఎం.రామారావులు పాల్గొని సమస్యలకు పరిష్కారం చూపనున్నారు.

# బాల్య వివాహ రహిత మండలంగా తీర్చిదిద్దుతాం

**-జీవన్ ఆధార్ సొసైటి డైరెక్టర్ సక్రుబాయి**

*బయ్యారం,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:*



బాల్య వివాహ రహిత మండలంగా తీర్చిదిద్దుతామని జీవన్ ఆధార్ సొసైటి డైరెక్టర్ సక్రుబాయి అన్నారు. గురువారం బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ 18సంవత్సరాల లోపు బాలికలకు, 21సంవత్సరాల లోపు బాలురకు వివాహాలు చేయడం నేరం అన్నారు. బాల్య వివాహాలు జరిపించినా, పాల్గొన్నా రెండు సంవత్సరాల జైలుశిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విదించడం జరుగుతుందని అన్నారు. బాల్య వివాహాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 18001027222 లేదా 1098 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా పాఠశాలలో బాలికలకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్ గురించి వివరిస్తూ బాల్య వివాహాల రహిత గ్రామం, మండలం దిశగా అందరం కలసికట్టుగా కృషి బాల్య వివాహాల రహిత భారతదేశం కోసం పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# క్రేన్ వైరు తెగిపడి ఇద్దరికి తీవ్ర గాయాలు

*మరిపెడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:*



వ్యవసాయ బావిలో పూడిక మట్టి తీస్తుండగా ప్రమాదవశాత్తు క్రేన్ వైర్ తెగిపడి బావిలో ఉన్న ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలు అయిన సంఘటన గురువారం మండలంలోని బాల్నెధర్మారం శివారులో చోటుచేసుకుంది. స్థానికులు 108వాహనం ద్వారా బాధితులను మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**-సీనియర్ సివిల్ జడ్జి సురేష్**

*మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:*



మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని మహబూబాబాద్ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహిళలను గౌరవించడం భారతీయ సాంప్రదాయం అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ముందున్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం సీనియర్ సూపరింటెండెంట్ శైలజను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, కోర్టు పరిపాలన అధికారి క్రాంతికుమార్, వెంకటరెడ్డి, అహ్మద్‌ఖాన్, మూబిన్, శివ, స్వరూప, నిరీక్షణ, ఝాన్సీ, స్వాతి, రుచిత, సీనియర్ సూపరింటెండెంట్ సంతోష్‌కుమార్, డోలి అనిల్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గంధంపల్లి మినీ మేడారంలో ఎమ్మెల్యే పూజలు

*బయ్యారం,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:*



మండలం లోని గంధంపల్లి పంచాయతీ పరిధిలోని మినీ మేడారం సమ్మక్క-సారక్క వన దేవతలను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ అర్చకుడు రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, గ్రామ అధ్యక్షులు కారుబోతుల రాంమూర్తి, చల్లా సురేష్, సపావట్ రాందాస్, చెరుకుపల్లి రవి, భూక్య శ్రీను, సత్యం, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన సేవలతోనే వ్యాపార అభివృద్ధి సాధ్యం

**-మాజీ సర్పంచ్ గుగులోతు లాల్‌సింగ్**

మరిపెడ,ఫిబ్రవరి13,(ప్రభాతవార్త):



ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని వ్యాపార రంగంలో పరిపుష్టి సాధించి వ్యాపారస్తులకు నాణ్యమైన సేవలతోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ సర్పంచ్ గుగులోతు లాల్‌సింగ్ అన్నారు. గురువారం మండలంలోని యెలమంచిలి తండాలో ధరావత్ చైతన్య,సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప ఫర్టిలైజర్, ఫస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. చేసే వ్యాపారంలో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి ప్రజలు విశ్వాసం పొంది అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మాజీ సర్పంచ్ భూక్య కృష్ణనాయక్, బానోత్ భద్రు, లంబాడీల ఐక్య వేదిక దోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ బానోత్ ప్రవీణ్‌నాయక్, వీరన్న, వెంకన్న, రామకోటి, శంకర్, రాము, శ్రీహరి, తండా పెద్దలు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకోవడం అభినందనీయం

**-మరిపెడ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శరత్‌కుమార్**

మరిపెడ,ఫిబ్రవరి13,(ప్రభాతవార్త):



మండలంలోని సీతారాంతండా, ఉల్లెపల్లి, బాల్నెధర్మారం గ్రామాల్లో గురువారం యూనైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వెల్స్ ఫార్గో వారి ఆర్థిక సాయంతో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన 22కుటుంబాలకు నిత్యవసర సరుకులు, వంటసామాగ్రిని మరిపెడ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులకు గ్రామంలో ఆర్‌వో ఆర్ ప్లాంట్, పాఠశాల పునరుద్ధరణ మరామత్తులు చేపట్టడం హర్షణీయం అన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సీనియర్ మేనేజర్ మెరుగు భరత్‌కుమార్, మేనేజర్ కందుకూరి రాములు, సతీష్, సూర్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుకట్రాక్టర్ పట్టివేత

గార్ల, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త):

ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న సంబంధిత వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి, ఇసుకట్రాక్టర్‌ను సీజ్ చేసిన సంఘటన మండలంలో గురువారం జరిగింది. ఎస్సై షేక్ రియాజ్‌పాషా తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ సిబ్బందితో మండల పరిధి సత్యనారాయణపురం ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగా ఇసుకలోడ్ తో వస్తున్న ట్రాక్టర్ ఆపి విచారించగా ఎటువంటి అనుమతి పత్రాలు అభించలేదని తెలిపారు. బయ్యారం మండల సంతులాల్‌బోడ్ తండా గ్రామానికి చెందిన తేజావత్ శ్రీను సత్య నారాయణ పురం సమీపంలోని అలిగేరు వాగు నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తుండగా ట్రాక్టర్‌ను సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో ఎక్కడైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.



## ఉద్యమకారుల ఫోరం మండల నూతనకమిటీ ఎన్నిక

**-మండల అధ్యక్షులుగా జానిమియా, సెక్రటరిగా నాగాచారి**

గార్ల, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త):





మండల కేంద్రంలో నిర్వహించిన ఉద్యమ కారుల సమావేశంలో ఉద్యమకారుల మండల నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగిం దని ఉద్యమకారుల ఫోరం ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ కొమ్మరాజు జగదీష్ తెలిపారు. ఉద్యమకారుల మండల అధ్యక్షులుగా షేక్ జానిమియా, సెక్రటరీగా బాలబత్తుల నాగాచారి, ఉపాధ్యక్షులుగా దార్ల మల్లిబాబు, సహాయ కార్యదర్శిగా పిల్లలమర్రి వీరస్వామి, గౌరవ అధ్యక్షులుగా జడ సత్యనారాయణ, ముదులాకర్ శివాజీ, బాలబత్తుల సునిత, మండల కమిటి సభ్యులుగా రాజశేఖర్, గణేష్, రుక్మారావు, సతీష్, శ్రీను, ప్రశాంత్, వెంకట్, వనిత, సునిత, మల్సూర్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఇచ్చిన హామీల ప్రకారం 250గజాల ఇంటిస్థలం, నిర్మాణానికి 10లక్షల ఆర్థిక సహాయం, 25వేల రూపాయల పెన్షన్, ఉద్యమకారుల సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ఫోరం అభ్యున్నతికి కృషిచేయాలని, ఎన్నికైన నూతన కమిటికి శుభాకాంక్షలు తెలిపారు.

## పార్టీలో గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం బాధాకరం


గార్ల, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త):



సిపిఎం పార్టి జిల్లాకార్యదర్శి సాదుల శ్రీనివాస్ నియంతృత్వ పోగడలతో పార్టిలో గిరిజనులకు సరియైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని అందుకు అవమానంగా భావించి సిపిఎం పార్టి మండల సభ్యత్వానికి, శాఖాకార్యదర్శికి రాజీనామా చేస్తున్నట్లు పార్టి నాయకులు మాళోత్ శాంతికుమార్ గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. గత14 సంవత్సరాలుగా పార్టిలో కొనసాగుతు, ఎస్‌ఎఫ్ఐలో క్రియాశీలకమైన పాత్ర పోషించినట్లు తెలిపారు. ఆనేపద్యంలో జిల్లాకేంద్రంలో ఉద్యమాన్ని నడిపిస్తున్న తరుణంలో జిల్లా కార్యదర్శి ఉద్దేశ్యపూర్వకంగా అవమాన పరిచే విధంగా మాట్లాడటం జరిగిందని, జిల్లా కమిటి నుండి ఎటువంటి షోకాజ్ నోటీసులు ఇవ్వకుండానే జిల్లా కమిటి నుండి తొలగించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టిలో గిరిజనులు ఎదగకూడదనే దోరణిలో వ్యవహరించడం మూలాన గిరిజనులు దూరం అయ్యారని ఆయన పెర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నెక్కొండ, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త)



మండలంలోని బొల్లికొండ గ్రామం నెక్కొండ మండలానికి చెందిన బాదావత్ రజిత- శ్రీనునాయక్ దంపతుల కుమార్తె దేవిక-నితిన్‌రాథోడ్‌ల వివాహ వేడుకలకి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సంగని సూరయ్య, మాజీ ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, మాజీ సర్పంచ్ మాలోతు యాకు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు రామచంద్రు, మాజీ ఎంపిటిసి బానోతు సుక్రి, గుగులోతు ఉస్సెన్‌నాయక్, సొసైటి డైరెక్టర్ గుగులోతు రమేష్, సొసైటి డైరెక్టర్ లావుడ్య యాకు, మాజీ వార్డు మెంబర్ మాలోతు హతిరం, లావుడ్య రాజేందర్, కక్కెర్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా ఆంగ్ల భాష దినోత్సవం

మహబూబాబాద్,ఫిబ్రవరి13,(ప్రభాతవార్త):



సరోజిని నాయుడు జయంతిని పురస్కరించుకొని గురువారం మండలంలోని మాధవాపురం పాఠశాలలో ఆంగ్ల భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంకా బద్రినారాయణ సరోజిని నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరోజిని నాయుడు ఆంగ్లభాషలో అనేక మధురమైన రచనలు చేశారని ఆమెకు గాన కోకిల అనే బిరుదు కూడా వచ్చిందని గుర్తుచేశారు. నేటి విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆంగ్లభాషలో పట్టుసాధించాలన్నారు. ఆంగ్లభాష ప్రావీణ్యతతో ఆత్మస్థైర్యాన్ని పెంపొందింపుకోవచ్చని, ఉన్నత విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. అనంతరం ఆంగ్ల ఉపాధ్యాయురాలు కావరబోయిన సుజాత విద్యార్థులకు ఆంగ్లభాషపై స్కిట్స్, ఆక్టివిటిస్ నిర్వహించారు. ఉపాధ్యాయులు నాగయ్య, పరమాత్మ చారి, బాబురెడ్డి, సౌభాగ్య, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల విద్యపై దృష్టి పెట్టాలి


మరిపెడ,ఫిబ్రవరి13,(ప్రభాతవార్త):




విద్యార్థిని విద్యార్థులు నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కోవడానికి ఆంగ్లవిద్యపై పట్టు సారించాలని మరిపెడ జెడ్పిహెచ్ఎస్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు భయగాని రామ్మోహన్ అన్నారు. గురువారం మున్సిపాలిటిలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుని ఆధ్వర్యంలో ఆంగ్ల కవయిత్రి సరోజిని నాయుడు జన్మదినం సందర్భంగా ఆంగ్ల భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి కాలంలో పోటీ పరీక్షలకు ఆంగ్ల భాష నైపుణ్య అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అంతర్జాతీయ భాష ఆంగ్లంలో మెలకువలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్, ఇంగ్లీష్ ఒలంపియాడ్, స్టోరీ టెల్లింగ్, స్టోరీ రైటింగ్, స్కిట్స్, డాన్సులు, పోయట్రి రెసిటేషన్‌లలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సమావేశంలో ఆంగ్ల ఉపాధ్యాయులు దేవుల, నెహ్రు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మరణించిన రైతుకు గ్రూప్ ఇన్సూరెన్స్ అందజేత

బయ్యారం,ఫిబ్రవరి13,(ప్రభాతవార్త):



మండలంలోని రామ చంద్రాపురం గ్రామ పంచాయతీకి చెందిన బానోత్ దేవ్లా ఇటీవల మరణించగా అతనికి గ్రూప్ ఇన్సూరెన్స్ ఉండడంతో అతని కుమారునికి గురువారం బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి రూ. 50వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి సీఈవో అనూష, రైతులు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# వన దేవతలకు పసుపు కుంకుమలు

## చింతలగట్టు మినీ జాతరలో భక్తుల సందడి

*గూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

మండలంలోని వట్టెవాగు చింతలగట్టు మినీ జాతర బుధవారం నుండి ఆదివాసీ సాంప్రదాయ రీతిలో ప్రారంభమై రెండు రోజులుగా వైభవంగా కొనసాగుతున్నది. ఈనెల 15 వరకు మరో రెండు రోజుల పాటు జరగనున్న ఈ జాతరకు సంబంధించి ఇప్పటికే ఈ నెల 5న మండమెలుగుడు వేడుక నిర్వహించి పొలి బంధన చేసారు. పెద్ద మేడారం జాతర నిర్వహణ తేదీలకు అనుగుణంగా ఇక్కడ కూడా అవే తేదీల్లో మినీ జాతర నిర్వహిస్తున్నారు. ఇందుకొరకు జాతర ప్రాంగణంలో జాతర కమిటీ, పూజారుల కమిటీల ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేసారు. గతంలో అమర్చిన కొన్ని సోలార్ లైటింగ్ సెట్లు ఉండగా జనరేటర్ సాయంతో మరి కొన్ని విద్యుత్ లైట్లు కూడా ఏర్పాటు చేసారు. మైకులు పెట్టి వనదేవతల పాటలతో హోరెత్తిస్తున్నారు. జాతర ప్రారంభంలో భాగంగా బుధవారం



గద్దెల వద్ద తల్లులకు పసుపు కుంకుమలు, ఒడి బియ్యం సమర్పించారు. జాతర కమిటీ సభ్యులు, పూజారులు పసుపు కుంకుమలను తుడుం వాయిద్యాలు, వడ్డెల పూనకాల మధ్య ఊరేగింపుగా గద్దెల వరకు తరలించారు. తొలిరోజు భక్తుల రద్దీ మామూలుగా ఉండగా రెండరోజు గురువారం వివిధ గ్రామాల నుండి పెద్దెత్తున తరలివచ్చిన జనం తల్లుల



దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అయితే రెండేళ్లకొకసారి జరిగే ప్రధాన జాతరలో మాదిరిగా దేవతలను గద్దెలకు తరలించడం, జాతర ముగిసిన తర్వాత తల్లులను తిరిగి వన ప్రవేశం చేయించడం లాంటి కార్యక్రమాలు మినీ జాతరలో ఉండవు. భక్తులు కేవలం గద్దెల వద్ద తల్లుల శక్తి పీఠాలకు పూజలు చేసుకొని బంగారం సమర్పించడం మాత్రమే ఉంటుంది. బుధవారం పసుపు కుంకుమల మార్పిడితో చింతలగట్టు జాతర ప్రాంగణంలో ప్రారంభమైన సందడి క్రమంగా భక్తుల తాకిడి పెరిగి జాతర ప్రాంగణం జనారణ్యంగా మారింది. గురువారం గూడూరు తహసిల్దార్ శ్వేత, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లతో పాటు పలువురు దేవతలను దర్శించుకున్న వారిలో ఉన్నారు. జాతర కమిటీ అధ్యక్షుడు పెనక నాగయ్య, ప్రధాన పూజారి దారం సిద్దుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతర వేడుకల్లో కమిటీ ప్రతినిధులు, పూజారులు, వడ్డెలు పాల్గొన్నారు. జాతర ప్రారంభానికి ముందు కమిటీ ప్రతినిధులకు, పూజారులకు కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు సమర్పించగా ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా గురువారం రాత్రి రహస్య పూజల ద్వారా గుడిమెలుగుడు పండగ నిర్వహించారు.

# అగ్నిప్రమాద బాధితునికి అండగా...

*గూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

మండలంలోని బొల్లెపెల్లి శివారు ధర్మాతండాలో రెండు రోజుల క్రితం ఇల్లు దగ్ధమై నష్టపోయిన బానోతు భద్రు కుటుంబాన్ని గ్రామస్తులు పరామర్శిస్తూ తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం కూడా పలువురు భద్రు కుటుంబానికి ధైర్యం చెప్పి సాయమందించారు. గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు బట్టు సారయ్య రూ.2500లు అందజేయగా తండాకు చెందిన మరికొంతమంది రూ.4 వేల ఆర్థికసాయంతో పాటు బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమాల్లో కృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్డీ రాష్ట్ర సదస్సుకు తరలిరావాలి

*గూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 16న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు తరలిరావాలని ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు మొగిలి ప్రతాప్‌రెడ్డి, సనప పొమ్మయ్యలు



కోరారు. ఈమేరకు గూడూరులోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఛలో హైదరాబాద్ వాల్ పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికా రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని వాగ్దానాలు నెరవేర్చాలని డిమాండ్ చేసారు. ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వడంలో బిఆర్ఎస్, బిజెపిలు ప్రదర్శించిన నిర్లక్ష్య వైఖరినే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తున్నదన్నారు. పాలకుల ప్రజావ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా ప్రతిఘటన పోరాటాలు కొనసాగించాలని అన్నారు. ఇందుకు ప్రజలను కార్యోన్ముఖులను చేయడానికి నిర్వహిస్తున్న హైదరాబాద్ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ నాయకులు దొంతోజు ఉపేందర్, జోగ రణధీర్, బాబు, వీరన్న, వీరస్వామి, అతిరాం, నరేష్ పాల్గొన్నారు.

# వాహనాల వేలం ద్వారా రూ. 4.23 లక్షలు

*గూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌లో గురువారం నిర్వహించిన వాహనాల బహిరంగ వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.4.23 లక్షల ఆదాయం సమకూరినట్లు సిఐ భిక్షపతి తెలిపారు. గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో



గుడుంబా, బెల్లం అక్రమ రవాణాకు సంబంధించిన వివిధ కేసుల్లో సీజై ఉన్న ద్విచక్రవాహనాలను ముందుగా ప్రకటించిన విధంగా గురువారం బహిరంగ వేలం ద్వారా విక్రయించారు. జిల్లా అధికారి కిరణ్ సమక్షంలో ఈ వేలం ప్రక్రియ జరిగిందని, వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన 80 మంది ఈ బహిరంగ వేలంలో పాల్గొన్నారని తెలిపారు. అమ్మకం ద్వారా రూ.3.64 లక్షలు, జిఎస్‌టీ రూపంలో రూ. 59వేలు ప్రభుత్వానికి ఆదాయం సమకూరిందని సిఐ భిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజేశ్వరితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.




# వర్ధంతి సభకు తరలిరావాలి

*కేసముద్రం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

ఎం సి పి ఐ యు పోలీట్ బ్యూరో సభ్యుడు అమరుడు తాండ్ర కుమార్ మూడో వర్ధంతి కార్యక్రమానికి తరలి రావాలని ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న కోరారు. ఈ మేరకు కేసముద్రంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీని రాజకీయంగా



సైద్ధాంతికంగా నిలబెట్టడంలో కుమార్ కృషి ఎనలేనిదని అన్నారు. హైదరాబాద్ నగరంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు ఆయన చేసిన పోరాట పటిమను గుర్తు చేశారు. 17 కాలనీలు ఏర్పాటు చేయించి ప్రజా నాయకుడిగా పేరు తెచ్చుకున్నాడన్నారు. కుమార్ వర్ధంతి సందర్భంగా ఈనెల 14న హైదరాబాదులోని మియాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆయన స్మారక స్థూపం నుండి టేకునరసింహనగర్ వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం తాండ్ర కుమార్ విగ్రహావిష్కరణ చేసుకొని సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వర్ధంతి సందర్భంగా ఈనెల 14 నుండి 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మేరకు సంబంధిత కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లోజు రామ్మోహన్ చారి, బానోతు ఈసు, పుల్లన్న, దుగ్గిరాల వెంకన్న, ధారావత్ వీరన్న, కృష్ణ, మురళి పాల్గొన్నారు.

# వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే

*గూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

మండలంలోని వట్టేవాగు చింతల గట్టు శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతలను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ గురువారం



రాత్రి దర్శించుకున్నారు. సతీసమేతంగా జాతరకు తరలివచ్చిన మురళి నాయక్ దంపతులకు కమిటీ ప్రతినిధులు, పూజారులు, వడ్డెలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు వారితో కలిసి నృత్యాలు చేశారు. అనంతరం సమ్మక్క సారలమ్మ దేవతల గద్దెలను దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.

# పట్టు పరిశ్రమ కేంద్రాన్ని పరిశీలించిన శాస్త్రవేత్తలు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి లో నిమ్మల స్వామి రెడ్డి నిర్వహిస్తున్న సెరికల్చర్ సాకీ పట్టు పరిశ్రమ కేంద్రాన్ని సెంట్రల్ సీక్రెట్ సిఎస్ ఆర్టిఐ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ శాస్త్రవేత్తల బృందం గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు తగు సూచనలు, సలహాలు అందించారు. సెంట్రల్ మల్బరీ ఆకులకు ఉన్నటువంటి వివిధ రకాలైన రోగాలు, వాటి యొక్క నివారణ చర్యలు రైతులకు తెలియజేయడం జరిగింది. శాస్త్రవేత్తలు కొత్తగా కనిపెట్టిన రూట్ రాతి కెమికల్ ను దానిని రైతులు ఏ విధంగా ఉపయోగించాలని, ట్రాప్స్ లాభదాయకంగా ఎలా రావాలి అనే దాని గురించి వారు తీసుకోవాల్సిన నివారణ చర్యలు, పాటించవలసిన పద్ధతులు శాస్త్రవేత్తలు విశ్వసించిన ప్రకారంగా చేయమని సలహాలు ఇచ్చారు. సెరికల్చర్ పట్టు పరిశ్రమ సాగుతో రైతులు ఎంతో లాభాన్ని పొందవచ్చుని, ఏ ఇతర పంటలో లేని ఆదాయం పట్టు పరిశ్రమలో ఉందని, మెలకువలు, జాగ్రత్తలు పాటిస్తే రైతులు అధిక దిగుబడి పొంది తక్కువ సమయంలో ఎక్కువ లాభం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ రీసెర్చ్ సైంటిస్ట్ డాక్టర్ భాగ్య, డాక్టర్ అరుణ్ కుమార్, మల్లికార్జున్, ఆర్ఎస్ఆర్ ములుగు సైంటిస్ట్ రాఘవేంద్ర, ఆర్ఎస్ఆర్ జిల్లా బిహెచ్ఎస్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఎవరికైనా క్రమం తప్పక విజిలెన్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలి..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

క్రమం తప్పక విజిలెన్స్ కమిటి సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రెవిన్యూ, డిఆర్డీఓ, మహిళా వయోవృద్ధుల సంక్షేమ శాఖ, విద్యా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కెజిబివి పాఠశాలల సంక్షేమ శాఖల అధికారులు, పౌర సరఫరాల సంస్థ డిఎం, చౌక ధరల దుకాణాల అధ్యక్షుడు తదితరులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలాల్లో మధ్యాహ్న భోజన నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఫుడ్ సేఫ్టీ కమిటీ అధికారులు మండల ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో విద్యార్థులకు పరి శుభ్రమైననాణ్యమైన భోజనం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఏదైనా అక్రమ చర్యలు గమనించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని అందుకు భాద్యత సంబంధిత శాఖల అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు. కాటారం, భూపాలపల్లి డివిజన్లలో విజిలెన్స్ టీములు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. విజిలెన్స్ టీములు ప్రతి రెండు నెలలకు సమావేశాలు నిర్వహించాలని తెలిపారు.

రేషన్ దుకాణాల్లో నిత్యావసర వస్తువులు సరఫరాను పర్యవేక్షణ చేసేందుకు టాస్క్ ఫోర్స్ టీములు ఏర్పాటు చేయాలని, అక్రమాలకు పాల్పడిన డీలర్లపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్షేమ హాస్టళ్ల, అంగన్వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజనానికి సరఫరా చేయు బియ్యంలో నాణ్యతను పరిశీలించాలని, నాణ్యతలేని బియ్యాన్ని తిరస్కరించాలని ఆయన సూచించారు. సామాన్లు భద్రపరుచు స్టోర్ రూము, వంట శాలలు పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. బియ్యం నిల్వ చేయు స్టోర్ లో ఎలుకలు, క్రిమి కీటకాలు దరిచేరకుండా జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, డిఆర్డిఓ నరేష్, పౌర సరఫరాల సంస్థ డిఎమ్ రాములు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య, విద్యాశాఖ అధికారి రాజేందర్, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత, బీసీ సంక్షేమ అధికారి శైలజ, ఎస్టి గురుకుల పర్యవేక్షణ అధికారి జీవరత్నం, డీలర్ల సంగం ప్రెసిడెంట్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు అందుబాటులో ఉండాలి


## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**జనగామ టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**

వైద్యులు అందుబాటులో ఉంటూ రోగులకు వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. గురువారం జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సదరం క్యాంప్ నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా వైద్యులతో, రోగులతో మాట్లాడారు. రోగులను క్రమ పద్ధతిలో వారికి కేటాయించిన సీట్లలోనే కూర్చోబెట్టి పిలవాలని సదరం నిర్వాహకులకు తెలిపారు. ఆస్పత్రిని ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం డాక్టర్ అనురాధతో కలిసి వివిధ రకాల సర్జరీలు చేయించుకున్న మహిళలు, పురుషుల వార్డులను కలెక్టర్ సందర్శించారు. ఈసందర్భంగా రోగులను వారికి అందుతున్న వైద్యసేవలను, భోజనం తదితర వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కంటి వైద్యవిభాగంతోపాటు సిటీస్కాన్‌ను, లిఫ్ట్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట డాక్టర్లు కేశవనాథ్, అశోక్, కంటివైద్య డాక్టర్ సృజన్‌కుమార్, సిబ్బంది ఖాజాపాషా తదితరులు పాల్గొన్నారు.



# వరి పంట బోనస్ రాక రైతుల ఎదురుచూపు



**బయ్యారం,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:** మండలంలోని 2024-25ఖరీఫ్‌లో 2884మంది రైతులు, కౌలు రైతులు 1,54,570 క్వింటాళ్ల సన్న రకం ధాన్యాన్ని ఐకెపి, సొసైటిల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించినట్లు ప్రభుత్వ అధికారుల నుండి సమాచారం. ప్రభుత్వం సన్న రకం ధాన్యంకు బోనస్ ఆశతో చాలా మంది రైతులు కొనుగోలు సెంటర్లలో ధాన్యం విక్రయించారు. రైతులు ధాన్యం విక్రయించి 60రోజులు అయినా బోనస్ పడకపోవడం కాంగ్రెస్ సర్కారు తన మాయమాటల మార్క్ చూపిస్తొందని పలువురు మండల రైతులు అసహానం వ్యక్తం చేస్తున్నారు. దీంతో అన్నదాతలు నేటికి బోనస్ పడకపోవడంతో ప్రభుత్వంపై భగ్గుమంటున్నారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతు భీమా వంటి పథకాలను ఇప్పటికి అర్హులకు పూర్తిస్థాయిలో అందించకపోవడం, బోనస్ చెల్లించకపోవడంతో అన్నదాతలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందా అని అనేమానాలను రైతులు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యానికి రూ.500 బోనస్ కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక సన్నరకం ధాన్యానికే చెల్లిస్తామనడంతో రైతులు అష్టకష్టాలు పడి సన్నరకం ధాన్యాన్ని పండించారు. క్వింటాకు రూ.500 బోనస్ వస్తే తమ రెక్కల కష్టం పోయినా కనీసం పెట్టుబడి అయినా మిగులుతుందని ఎంతో ఆశపడ్డారు కాని వారి ఆశలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు నీళ్ల చల్లుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. బోనస్ చెల్లించడంలో రోజులకు రోజులు ఆలస్యం చేస్తుండడంతో రైతులకు ఎదురుచూపులు తప్పడంలేదు. దాన్యం విక్రయించిన రైతుల్లో కొందరికి నగదును చెల్లించి మరికొందరికి దానిని కూడా అందించలేదు. చివరకు బోనస్ విషయంలోనూ ఇదే విధానాన్ని అమలు చేస్తుంది. తక్కువ చెల్లించాల్సిన వారికి మాత్రమే బోనస్ చెల్లించి ఎక్కువ మొత్తంలో చెల్లించాల్సిన రైతులకు మాత్రం ఎగనామం పెడుతున్నట్లుగా కనిపిస్తుంది. దీంతో బోనస్ విషయంలో ఈ ప్రభుత్వం తమను దగా చేస్తుందంటూ అన్నదాతలు భగ్గున మండిపడుతున్నారు.

**-రెండు నెలలు అయినా పడలేదు: రైతు నామా బాబురావు**



రైతులకు బోనస్ ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పి రెండు నెలలైనా బోనస్ పడలేదు. నేను పండించిన 128క్వింటాళ్ల వడ్లను ప్రభుత్వం విక్రయించి రెండు నెలలు గడుస్తున్నా ఇంత వరకు నా ఖాతాలో 64వేలు జమచేయలేదు. ఇలా నాతోపాటు చాలా మంది రైతుల ఖాతాల్లో డబ్బులు పడలేదు. దీంతో కార్యాలయాల చుట్టూ తిరుగుడమే పనిగా పెంటుకుంటున్నారని తెలిపారు.

> రూ.500బోనస్ హామిని పూర్తిస్థాయిలో ఇవ్వని ప్రభుత్వం
> ..........
> ప్రభుత్వ హామితో అధిక విస్తీర్ణంలో సన్నాలు సాగుచేసిన రైతులు
> ..........
> అష్టకష్టాలు పడి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనె విక్రయాలు
> ..........
> 60రోజులైనా అందని బోనస్.. రైతులకు తప్పని ఎదురుచూపులు

**-డిసెంబర్ నుండి ఎదురు చూస్తున్నా: రైతు తాటికొండ మహిపాల్‌రెడ్డి**



నేను డిసెంబర్ చివరి వారంలో రెండుసార్లు బయ్యారం సొసైటిలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో 56క్వింటాళ్ల ధాన్యం విక్రయించాను. వాటికి సంబందించిన డబ్బులు జనవరి నెలలో నా ఖాతాల్లో జమ అయ్యాయి. కాని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.500బోనస్ ఇంతవరకు పడలేదు. డిసెంబర్ నుండి ఇప్పటి వరకు ఎదురు చూస్తున్నానని అన్నారు. తనకు బోనస్‌గా రూ.28వేలు రావాల్సి ఉందని తెలిపారు.

# కాంగ్రెస్‌పార్టీ అంటేనే దగా.. మోసం..!

## 46శాతం రిజర్వేషన్‌తో బీసీబిల్లు పెట్టాలి

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా.. మోసం... రైతు డిక్లరేషన్‌పై నిలదీస్తారనే రాహుల్‌గాంధీ వరంగల్ పర్యటన రద్దుచేసుకున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. గురువారం జనగామ మండలం పెంబర్తి గ్రామాన్ని ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి, అలాగే గ్రామంలోని సర్దార్‌సర్వాయిపాపన్నల విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం పెంబర్తి గ్రామంలోని హస్తకళలను పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామంలో మహన్మయి ఆలయంలో ప్రత్యేక పూజలో కవిత పాల్గొన్నారు. ఆలయంవద్ద పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిన్నపెల్లి శ్రీనివాస్ పూసల కులం వారిని తెలంగాణ వచ్చాక సంచార జాతులనుంచి తొలగించారని, తమకు న్యాయంచేయాలని వినతిపత్రం అందచేశారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ముందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెంబర్తి గ్రామం కళాకారులకు నిలయమన్నారు. అరవైఏళ్ల పాలనలో జనగామ జిల్లా కావడం, మెడికల్ కళాశాల రావడం అది కేవలం కేసీఆర్ వలన సాధ్యమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్నామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం పెంబర్తి గ్రామంలో బస్టాప్ లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. గ్రామ మహిళలు కోరినట్లుగా పెంబర్తి గ్రామంలో పర్మినెంట్ బస్టాప్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ సభలో బీసీ రిజర్వేషన్ 42శాతం ఇస్తామని డిక్లరేషన్ ఇచ్చారని అది ఖచ్చితంగా సాధిస్తామన్నారు. గత పదమూడేళ్లుగా జాగృతి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేయడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఒక పెద్దదొంకపార్టీ అని, అది ఏ హామీ ఇచ్చినా నెరవేర్చదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే బీసీ బిల్లు 42శాతం పెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారని, మొత్తం



మూడు బిల్లులు 46శాతం రిజర్వేషన్‌తో బిల్లుపెట్టాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయాలలో 42శాతం, ఉద్యోగాలలో 46శాతం, విద్యలో 46శాతం బిల్లులు పెట్టాలని బీఆర్ఎస్‌పార్టీ డిమాండ్‌చేస్తుందన్నారు. కాగా, బుధవారం ఉపముఖ్యమంత్రి భట్టి చెప్పినట్లుగా రిజర్వేషన్‌కు సమయం ఇవ్వడం బీఆర్ఎస్ పోరాట ఫలితమేనని, రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనే అరవైశాతం కులగణన జరగలేదని మా దృష్టికి వచ్చిందని, ఇంకా రాష్ట్ర వ్యాప్తంగా ఉపకులాల గురించి ప్రజలు తెలియచేయలేదని మా దృష్టికి తీసుకవచ్చారన్నారు. ఎంత సమయం అయినా బీసీ మొత్తం కులగణన జరిగే వరకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. బీసీ కులగణన గురించి సీఎం ఫోటోకాకుండా టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా ఎక్కువ ప్రచారం చేయాలని కోరుతున్నామన్నారు. ఇది బీసీల తొలివిజయం మాత్రమే కానీ ఇది బిల్లు అయ్యేవరకు ముందుకువెళ్లాలని, అందరు సహకరించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం, మాజీ ఏఎంసీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, మాజీ కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ చిలువేరు సంపత్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

